తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే జరిమానాలు : కమీషనర్

- దుకాణాలు..హోటళ్లు..షాపుల్లో తనిఖీలు !

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం స్థానికంగా ఉన్న పలు దుకాణాలు, హోటళ్లు, కూరగాయల దుకాణాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఇకపై ప్లాస్టిక్‌ను విక్రయించడం, వినియోగించడం చేస్తే చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా హోటళ్లలో ప్లాస్టిక్ కవర్లు వేసి ఇడ్లీలు ఉడికించరాదని సూచించారు. ప్రజలకు బయో డీగ్రేడబుల్ కవర్లలో మాత్రమే సరుకులు అందించాలని ఆదేశించారు. ప్రతిరోజూ మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ప్రజలు, దుకాణదారులు సహకరించాలని ప్లాస్టిక్ రహిత కుప్పంకు కృషి చేయాలని కోరారు.

దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న కమీషనర్

బదలీల కాలం!

ఉమ్మడి జిల్లాలో నలుగురు డిఎస్పీల మార్పు

-త్వరలో సిఐలు, ఎస్ఐలకు తప్పని కొత్త పోస్టింగ్‌లు

తిరుపతి,ఏప్రిల్ 11ప్రభాతవార్తప్రతినిధి: కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత సిఎం చంద్రబాబునాయుడు సొంత జిల్లాల్లో పోలీస్ అధికారుల మార్పు రెండవదఫా కొనసాగుతోంది. బదలీలకు సమయం కావడంతో ఉమ్మడిజిల్లాలో నలుగురు డిఎస్పీలను స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్త ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 23మంది డిఎస్పీల బదిలీల జాబితాలో తిరుపతి,చిత్తూరు జిల్లాల డిఎస్పీలు ఉన్నారు. తిరుపతి జిల్లా స్పెషల్‌బ్రాంచ్‌లో పనిచేస్తున్న డిఎస్పీ జోన్నలగడ్డ వెంకట నారాయణను చిత్తూరు నగరడిఎస్పీగా, సిఐడిలో ఉన్న దర్బార్ కొండయ్య నాయుడుని తిరుపతి ఎస్‌బికి, టిటిడి నిఘాభద్రత విభాగంలో విఎస్ఓగా ఉన్న డిఎస్పీ ఎన్టీవి రామ్‌కుమార్‌ను తిరుపతి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి బదిలీ చేశారు. చిత్తూరులో పనిచేస్తూ సెలవులో ఉన్న డిఎస్పీ కె.సాయినాథ్‌ను అక్కడ నుండి పోస్టింగ్ కోసం వేచివుండేలా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా నలుగురు డిఎస్పీలు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అనేక చోట్ల పలు పోలీస్‌స్టేషన్‌లలో ఎస్ఐలుగా, సిఐలుగా పనిచేసిన అనుభవం ఉంది. శాంతి భద్రతల పరిరక్షణ,నేరాలనియంత్రణలో అవగాహన కలిగి ఉన్నారు. తిరుమల ట్రాఫిక్ డిఎస్పీ కుర్చీ ఖాళీగా ఉంది.కాగా వారంరోజుల్లో ఉమ్మడి జిల్లాల్లో పలువురు సిఐలు, ఎస్ఐలు స్థానం చలనం కలగనుంది. సాధారణ బదలీలు, పరిపాలన సౌలభ్యం కోసం ఇప్పటికే జాబితా కూడా సిద్ధం చేసి ఎస్పీ లంకెల సుబ్బ రాయుడు డిఐజి షిమోషీద్వారా డిజిపికి పంపడం జరిగింది. త్వరలో అలిపిరి సిఐ, ఈస్టు సిఐ, తిరుచానూరు, తిరుమల 2టౌన్ సిఐలు బదిలీల జాబితాలో ఉన్నట్లు సమాచారం. తిరుమల 1టౌన్ సిఐ కుర్చీ ఎనిమిది నెలలుగా ఖాళీగా ఉంది.

-నేడు చిత్తూరు డిఎస్పీగా వెంకటనారాయణ :ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సీఐగా, డీఎస్పీగా వెంకటనారాయణ పనిచేశారు. 2014లో డీఎస్పీగా పదోన్నతి పొందిన అనంతరం తిరుపతి ట్రాఫిక్,ఇక్కడినుంచి గుంటూరు రూరల్‌కు బదిలీపై వెళ్లారు.తిరుపతి ఎస్‌బిలో ఉన్న ఆయన నేడు చిత్తూరులో బాధ్యతలు తీసుకోనున్నారు.

60 మంది ఉద్యోగులకు పూలే అవార్డులు

తిరుమల,ఏప్రిల్ 11 ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి మహతిలో శనివారం ఉదయం టిటిడి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టిటిడి అదనపు ఈఓ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి, జిల్లా అదనపు న్యాయమూర్తి జి.అర్చన, రాష్ట్ర సచివాలయ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షుడు కె.వి. కృష్ణయ్య ముఖ్యవక్తలుగా పాల్గొన్నారు. విద్యా జ్యోతి వెలిగించిన మహానీయుడు మహాత్మా జ్యోతిబా పూలేనని కొనియాడారు.టిటిడి ఉద్యోగులు జ్యోతిబా పూలే జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా 60 మంది ఉద్యోగులను మహాత్మా జ్యోతిబా పూలే అవార్డులతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా, క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ప్రభుత్వాలు మారినా తీరని విద్యుత్ సమస్య మూడు రోజులుగా జాగరణే

కరెంటు కష్టాలు... ఎండలతో వెతలు

ఏర్పేడు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం చిందేపల్లి పరిసరాలు మూడు రోజులుగా కరెంటు లేక మగ్గుతున్నాయి. రాత్రి వేళల్లో భారీ పరిశ్రమల విద్యుత్ దీపాల కాంతితో గడపాల్సిన దుస్థితి చోటు చేసుకుంది.మూడు రోజులుగా గ్రామ ప్రజలు శివరాత్రి జాగరణ చేస్తుంటే పట్టించుకునే దిక్కులేదు.ఓవైపు కరెంటు లేక మరో వైపు ఎండలతో తల్లడిల్లుతున్నారు. కానీ ఆ శాఖ అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదు. ఏర్పేడు మండలం చిందేపల్లి పరిసర గ్రామాల్లో గత మూడు రోజులుగా కరెంటు లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు కరెంటు లేక నానా రకాలు కష్టాలు పడుతున్నారు. గత మూడు రోజులుగా విద్యుత్తు లేని రాత్రులను గడిపారు. కరెంటు లేకపోవడంతో రాత్రుల్లో దోమల బెడద ఎక్కువైందని, తద్వారా చిన్నపిల్లలు నిద్రలేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు. ప్రతిరోజు రాత్రి 10 గంటలకు కరెంటు కట్ చేసి ఉదయం 6 గంటలకు సరఫరా ఇస్తున్నారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు మాత్రమే కరెంటు ఉంటుంది. ఆ తర్వాత పగలు కూడా కరెంటు కట్ చేస్తున్నారు. అడిగితే లైన్ మాన్లు మరమ్మతు పనులు చేస్తున్నారని అందుకు ఎలాంటి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.. మూడు రోజులుగా ఇదే తంతు. కరెంటు లేక చిందేపల్లి గిరిజన కాలనీ దళితవాడతోపాటు చిందేపల్లి, శ్రీనివాసపురం మద్దిలేడు గ్రామాలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఈ గ్రామాలకు ఉరందూరు సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అందేది.. అక్కడనుండి దూరం ఎక్కువ కావడంతో విద్యుత్ శాఖ అధికారులు చిందేపల్లి జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ నుండి సరఫరాకు ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేశారు. గత రెండు మాసాలుగా చిందేపల్లి సబ్‌స్టేషన్ నుంచే కరెంటును వదులుతున్నారు. అయితే అక్కడ నుండి కూడా చిందేపల్లికి సక్రమంగా కరెంటు రావడం లేదు. చినుకు పడితే చాలు ఆపేస్తున్నారు. అంతేకాకుండా గత మూడు రోజులుగా అంధకారంలో తల్లడిల్లుతున్నామని వాపోతున్నారు. పగలు తూతు మంత్రంగా రెండు మూడు గంటలు వదిలి రాత్రి వేళల్లో పూర్తిగా కట్ చేస్తున్నారు. దీంతో చిన్నపిల్లలు గర్భవతులు వృద్ధులు రాత్రి వేళల్లో ఇబ్బంది పడుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకొని చిందేపల్లి పంచాయతీతో పాటు సమీప గ్రామాల కు ఎదురవుతున్న కరెంటు కష్టాలను తీర్చాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

బాబు గారూ...

మా పట్ల చిన్నచూపెందుకో!

ప్రభాతవార్త-తిరుపతి:

కరవ మంటే కప్పకు కోపం వదలమంటే పాముకు శాపంలా టిడిపి కూటమి ప్రభుత్వంలో నిజమైన,అసలైన తెలుగుతమ్ముళ్ళ పరిస్థితి తయారైందనేది చర్చనీ యాంశంగా మారింది. కళ్ళున్న కబోధుల్లా గత నాలుగు దశాబ్దాలుపైగా పార్టీ జెండాలు మోస్తూ కష్టకాలంలో పార్టీని వీడని నాయకులకు ఎవరికీ తగిన గుర్తింపు, పార్టీలో సముచిత స్థానం లేకపోవడమే సిఎం చంద్రబాబు సొంత ప్రాంతంలో వినిపిస్తున్న అసంతృప్తులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయి నవ్యాంధ్ర ప్రదేశ్‌గా మారిన సమయంలో 2014లో టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టింది. ఆ సమయం లోనూ నిజమైన తెలుగుతమ్ముళ్ళకు దిక్కేలేకుండా పోయిందనేది అప్పట్లోనే వ్యక్తమైన అసంతృప్తి. అయినా సిఎం సొంత జిల్లా వాసులూగా పార్టీ నేతలు సర్దుకుపోయారు. చాలావరకు పదవులు లేకున్నా పార్టీలోనే కొనసాగారు. ఆ తరువాత 2019లో అనూహ్యంగా ఊహించని రీతిలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైంది. కొందరు తెలుగుతమ్ముళ్ళు, నాయకులు తమ ఆస్తులు కాపాడుకోవ డానికి, తమ ఉనికి చాటుకునేందుకు ఏకంగా వైసిపి పార్టీ నేతలతో అంటకాగారనేది టిడిపి అధిష్టానం గుర్తించింది. దీంతో 2024లో జరిగిన ఎన్నికల్లో స్వయంగా అధినేత చంద్రబాబు తిరుపతి వాసులతోబాటు ఉమ్మడి చిత్తూరుజిల్లా నేతలకు బలమైన హామీఇచ్చారు. పార్టీ అధికారంలోకి రాగానే పనిచేసిన వారిని, కష్టపడిన నేతలను గుర్తుపెట్టుకుని సముచిత పదవులు కట్టబెడతానని వెల్లడించారు. పార్టీలో నాయకులు, కార్యకర్తలు నిద్రలేని రాత్రులు గడిపి ప్రజలందరినీ చైతన్యవంతుల్ని చేసి అటు చిత్తూరుజిల్లాలో ఇటు తిరుపతి జిల్లాలో భారీ మెజార్టీలతో అభ్యర్థులను గెలిపించారు. దీనివెనుక పార్టీలో సీనియర్ నాయకుల వ్యూహం కూడా ఉందనేది బాబు గ్రహించారు. అయితే రెండేళ్ళు కావస్తున్నా పార్టీలో నిజమైన కార్యకర్తలకు ప్రభుత్వం నుండి న్యాయం జరగడం లేదన్న విమర్శలు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వెల్లువెత్తుతున్నాయి. కష్టపడిన వారికి న్యాయం జరగడం లేదన్న ఆవేదన కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్, వైసిపిలో ఉన్న వాళ్ళు ఎన్నికల ముందు పార్టీ మారిన వారికి పదవులు కట్టపెట్టడం చూసి మేము చేసిన తప్పేమిటి, మాకెందుకీ శిక్ష బాబూ అంటున్నారు. తిరుపతికి చెందిన సీనియర్ నేతలు కొందరిని కాదని గతంలో ఓ ముఖ్య వైసిపినేతతోకలసి వ్యాపారాలు చేసిన దివాకర్ రెడ్డికి తుడా చైర్మన్ పదవితో పాటు టిటిడిలో బోర్డు సభ్యుడుగా అవకాశం ఇచ్చారు. తరువాత పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టారు. తిరుపతికి చెందిన సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ ఎస్సివి నాయుడు, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ తదితరులు తుడా చైర్మన్ పదవి ఆశించి భంగపడ్డారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి సన్నిహితుడైన అమాస రాజశేఖర్ రెడ్డికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవి ఇవ్వడం విమర్శలకు తావిస్తోంది. ఈ పదవి కోసం మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, పుంగనూరు ఇంచార్జి చల్లాబాబు (రామచంద్రారెడ్డి) తదితరులు ఎదురు చూసి నిరాశ చెందారు. 2024ఎన్నికల సమయంలో వైసిపి ఎమ్మెల్యేలుగా ఆదిమూలంకు సత్యవేడు టిడిపి టిక్కెట్టు, శ్రీనివాసులుకు తిరుపతి జనసేన టిక్కెట్టు ఇవ్వడం వెనుక అంతర్మథనం చెందారు. తరువాత ఒక మహిళ విషయంలో విమర్శలు ఎదుర్కొన్నందుకు అదిములంను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తిరుపతిలో ఎమ్మెల్యే టిడిపి కార్యకర్తలను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నైలో ఆస్పత్రి నిర్వహిస్తున్న డాక్టర్ విఎం థామస్ జిడి నెల్లూరు ఎమ్మెల్యేగా ఉంటూ పార్టీకోసం పోరాటం చేసిన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు, ఇతర నేతలను పట్టించుకోవడం లేదనే ప్రధాన ఆరోపణలు. వైసిపి నేతలపై తీవ్రవిమర్శలు చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధులు డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి, డాక్టర్ సప్తగిరి ప్రసాద్, వి.పుష్పావతి యాదవ్‌కు పార్టీలో ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదు.

జ్యోతిబాపూలే నివాళులర్పించిన : ఎమ్మెల్యే



జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన ఉన్నత ఆశయాలు, ఆచరణలు, ఆలోచనలు దిశగా ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. శనివారం ఉదయం మహాత్మా జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మాజీ మంత్రి పరసారత్నంతో కలిసి తిరుపతి బాలాజీ కాలేజీ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త. ఆయన ఉన్నత ఆశయాలు, ఆచరణలు, ఆలోచనలు అన్నీ మనం ఆచరణలోకి తీసుకుని వచ్చి మనం మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ శుభ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి తిరుపతి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దేశానికి చేసిన సేవలు ఎనలేనివి అని తెలిపారు. వారి జయంతి సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందనీ అని తెలిపారు. ఆయన సంఘ సంస్కర్త, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు దేశవ్యాప్తంగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన సంస్కర్త మహాత్మా జ్యోతిరావు ఫూలే అని అన్నారు. మొట్టమొదటగా మహాత్మాఖి అని బిరుదు పొందిన ఏకైక వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. మహిళలను ముందడుగు వేయించాలని, చదువు నేర్పించాలని, బాలికలకు మొట్టమొదటగా ఒక స్కూల్ ను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయురాలిగా మహాత్మా జ్యోతిరావు ఫూలే సతీమణి సావిత్రిబాయి ఫూలే గారిని అక్కడ నియమించి, ఆమె స్ఫూర్తితో ఎంతో మంది మహిళలకు చదువు నేర్పించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావు ఫూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి భరత్ కుమార్ రెడ్డి, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ జ్యోతి 'పూలే'

- జాయింట్ కలెక్టరు ఏ.రాజేంద్రన్



జ్యోతి ప్రజ్వలన చేసిననంతరం జ్యోతిబా పూలే సేవలను కొనియాడుతున్న జాయింట్ కలెక్టరు

చిత్తూరురూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: సమాజంలోని అణగారిన వర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసి సమసమాజ స్థాపనకు పాటుపడిన జ్యోతిబా పూలే భావితరాలకు ఆదర్శంగా నిలిచిపోతారని జిల్లా జాయింట్ కలెక్టరు ఏ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు పిసిఆర్ సర్కిల్ వద్ద మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో జాయింట్‌కలెక్టరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, మాల కార్పొరేషన్ డైరెక్టరు యుగంధర్, బిసి సంక్షేమ సంఘ చైర్మెన్ షణ్ముగం, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, బిసి అధికారి రబ్బానీ భాష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ అప్పటి సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, మూడనమ్మకాలు రూప మాపడానికి విశేష కృషి చేసిన ఘనత పూలేకు దక్కుతుందని, అదేవిధంగా 1848లో దేశంలో మొదటిసారి బాలికల పాఠశాలనఉ తన సతీమణి సావిత్రిబాయితో కలసి ఏర్పాటుచేసి మహిళా విద్యకు జీవం పోశారని కొనియాడారు. అనంతరం మాల కార్పొరేషన్ డైరెక్టరు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబ్కేర్ కూడా పూలేను తన గురువుగా ప్రకటించుకొని ఆయన బాటలో నడిచారని, అంతటి గొప్ప మహనీయున్ని భావితరాలు గుర్తించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు షణ్ముగరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి సునీల్‌చౌదరి, బిసి అసోసియేషన్ జాతీయ కార్యదర్శి షణ్ముగం, వడ్డెరసంఘం అధ్యక్షుడు రవీంద్రరాజు, విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు దయాకర్, బిసి నాయకులు శివకుమార్, ప్రసాద్, గోపి, హేమావతి, సుమిత్ర కుసుమ, మునస్వామి, వెంకటేష్ తదితర ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్‌పై బస్సు ప్రమాదం.. తప్పిన ప్రాణనష్టం

పాకాల, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిపై పాకాల మండలం నేండ్రగుంట ఫ్లైఓవర్ వద్ద శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో రెండు వాహనాలు దెబ్బతిన్నప్పటికీ, ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడడం వల్ల పెను ప్రమాదం తప్పింది. పాకాల ఇన్స్పెక్టర్ టి. చిన్న గోవింద్ తెలిపిన వివరాల మేరకు బెంగళూరు నుండి శుక్రవారం రాత్రి 9 గంటలకు చోప్పా బ్రదర్స్ 2+1 స్లీపర్ బస్సు 30 మంది ప్రయాణికులతో బయలుదేరింది. శనివారం తెల్లవారుజామున సుమారు 3.20 గంటల సమయంలో నేండ్రగుంట ఫ్లైఓవర్‌పై ముందు వెళుతున్న కెఏ 34ఏ 6449 నంబర్ గల లారీని తప్పించబోయే క్రమంలో, బస్సు కుడి వైపుకు ఢీకొట్టింది. ఈ ఘటనలో అదుపు తప్పిన బస్సు డివైడర్‌ను దాటి ఎదురుగా ఉన్న రోడ్డుపైకి వెళ్లి, చివరనున్న బ్రిడ్జి రైలింగ్‌ను ఢీకొట్టి ఆగిపోయింది. ప్రమాదంలో బస్సు ముందుభాగం తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనపై లారీ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, బస్సు డ్రైవర్ పుచ్చలపల్లి హర్షవర్ధన్ (33), ఊటుకూరు గ్రామం, విడపలూరు మండలం, నెల్లూరు జిల్లా వాసి నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు పాకాల ఎస్ఐ తరుణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పూలే ఆశయాలతోనే సమానత్వం సాధ్యం

ఎస్వీయులో ఘనంగా 199వ జయంతి వేడుకలు

తిరుపతి విద్య, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: ఎస్వీయులో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సమానత్వ ర్యాలీ ని శనివారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విశ్రాంత ఆచార్యులు వెంకటరమణ, ఆచార్య శ్యామ్ డేవిడ్, ఆచార్య బి.వి. మురళీధర్, ఆచార్య ఆదినారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ పాలన కాలంలోనే కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పూలే చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్మరణీయమని వారు కొని యాడారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన పూలే, తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలిని చేసి మహిళల కోసం అనేక పాఠశాలలు స్థాపించారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో విశ్వవిద్యాలయాల్లో వివక్ష కొత్త రూపాల్లో కనిపిస్తోందని, విద్యార్థులు ఐక్యంగా ఉండి సమాన విద్యా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి మాధవ్ కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, వినోద్, రవీంద్ర, రాష్ట్ర యూనివర్సిటీల కోకన్వీనర్ వెంకటలక్ష్మి, వర్సిటీ బాధ్యులు అనిత, నరసన్నతో పాటు మహేష్ బాబు, తిప్పే స్వామి, ఆంజనేయులు, స్రవంతి, చరణ్, మణిరాజు, సంతోష్, షేక్షావలి, శ్రీను నాయక్ తదితర నాయకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టులో లొంగిపోయిన ఐపి వెంకట్రావు

ఫిర్యాదు దారులు 13 మంది మాత్రమే- వెంకట్రావు సహా 7 మందిపై కేసులు నమోదు-తగిన ఆధారాలతో వస్తే న్యాయం చేస్తాం

పలమనేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: పలమనేరులో దాదాపు రూ.13 కోట్లకు ఐపి వేసిన వెంకట్రావు కోర్టులో లొంగిపోయినట్లు డిఎస్పీ దేగల ప్రభాకర్ తెలిపారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చీటీల పేరుతో మోసం చేసి ఐపి దాఖలు చేసిన వెంకట్రావు పరారీలో వుంటూ కోర్టులో లొంగిపోయడని తెలిపారు. మోసపోయిన బాధితులు దాదాపు 300 మంది అని ఆరోపణలు ఉన్నాయని, ఐతే కేవలం 13 మంది మాత్రమే తగిన ఆధారాలతో వచ్చి ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి 7 మందిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. పోలీస్ స్టేషనలో కొత్తగా ఓ వింగ్ ఏర్పాటు చేశామని, ఇద్దరు ఎస్‌లు ఒక సిఐ అందుబాటులో వుంటారని మిగిలిన వారు కూడా ఎప్పుడైనా వచ్చి తగిన ఆధారాలతో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు గైకొంటామని హెచ్చరించారు. కోర్టులో లొంగిపోయిన వెంకట్రావు విషయం ఇక కోర్టు చూసుకుంటుందని వివరించారు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి తమ పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టి కూడబెట్టిన డబ్బు లక్షల్లో పోగొట్టుకోవడం బాధాకరమని ఐతే తమ పరిధిలో వీలైనంత వరకు బాధితులకు తప్పక న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కొందరు బాధితులు తమకు అనుమతి ఇస్తే ధర్నా చేస్తామని చెపుతున్నారని ఐతే ఇది ఎంత వరకు సమంజసమో గుర్తించాలన్నారు. పోలీస్ శాఖకు కూడా కొన్ని పరిమితులు ఉంటాయని తగిన ఆధారాలు లేనిదే ఏమీ చేయలేమన్నారు. కేసు కోర్టుపరిధిలో వుండడంతో కోర్టు అనుమతితోనే ముందుకు వెళ్లాల్సి వుంటుందని వివరించారు. డిఎస్పీతో పాటు సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ లోకేష్ పాల్గొన్నారు.

కంటిచూపు ప్రసాదించడం మహత్తర సేవా కార్యక్రమం

కుప్పం, ఏ ప్రిల్ 11 ప్రభాతవార్త

- ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



మనిషికి కంటిచూపు లేకపోతే జీవితం అంధకారం అవుతుందని అలాంటి వారికి ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి కంటిచూపు ప్రసాదించడం మహత్తర సేవా కార్యక్రమం అని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎం ఎఫ్‌సి జూనియర్ కాలేజ్ ఆవరణలో చెన్నై శంకర్ నేత్రాలయ, అరవింద్ కృష్ణస్వామి సిఇఒ మొదలైటిక్ యుఎస్ఎ, సాయిమాతా సేవా ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించడం పట్ల శంకర్ నేత్రాలయ యాజమాన్యంను అభినందించారు. కంటి ఆపరేషన్లను అత్యాధునిక మొబైల్ థియేటర్ వాహనంలో తక్కువ సమయంలోనే నిర్వహించడంతో ప్రజలకు వెసులుబాటు ఉంటుందన్నారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ కూడా స్వయంగా కంటి పరీక్షలను జరిపించుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, డాక్టర్ అర్పిత, గంగాధర్, గజేంద్రకుమార్ వర్మ, రంజిత్, కౌన్సిలర్లు హంస సోమశేఖర్, సోమశేఖర్, వేలు, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, సతీష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేం ద్రశేఖర్, మాజీ టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జిలు ధరించి వైద్య ఉద్యోగులు విధులకు హాజరు

పూతలపట్టు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైయ్యారు. పూతలపట్టు మండలం పి కొత్తకోట సమీపాన ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు వైద్య ఉద్యోగులు ఆందోళన నిరసన కార్యక్రమం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్స్‌ను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాధ, ప్రెసిడెంట్ లీలావతి, కార్యదర్శి ఉమాదేవి, పి కొత్తకోట సి. హెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ కోమల, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కుమార్ రాజా, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ అరవింద సిబ్బంది పాల్గొన్నారు.

కెఇసిలో నాక్ నాణ్యత ప్రమాణాలపై సదస్సు

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ (అటానమస్)లో శనివారం ఐక్యుఎసి అధ్వర్యంలో నాణ్యత ప్రమాణాలు మరియు గుర్తింపు సంస్కరణలు అనే అంశంపై ఒకరోజు సదస్సు జరిగింది. గా ంధీగ్రామ్ గ్రామీణ సంస్థ నుంచి ఎమిరేట్స్ ప్రొఫెసర్ డాక్టర్ సేతురామన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాక్ యొక్క అక్రిడిటేషన్ విధానం, నాణ్యత ప్రమాణాలు, గుర్తింపు ప్రక్రియలో ఇటీవల జరిగిన సంస్కరణలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ ఈ సదస్సుతో సంస్థ నాణ్యతను మెరుగుపరచేందుకు మరియు ఆధునీకరించిన నాక్ మార్గదర్శకాలతో అనుసంధానం చేసేందుకు మార్గ నిర్దేశం లభించిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, హెచ్‌ఒడిలు, కెఇసి, కెడిసి అధ్యాపకులు పాల్గొన్నారు.

వందేళ్ల వయసులో కొండెక్కి వెంకటేశ్వరస్వామి దర్శనం

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

భగవంతుడి పట్ల భక్తికి వయసుతో సంబంధం ఉండదు అనేందుకు ఆ పెద్దాయన నిరూపించాడు. ఒక్కడే కొండ ఎక్కి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నాడు అదీ వందేళ్ల వయసులో. కుప్పం మండలం చిన్న బొగ్గుపల్లికి చెందిన వేటప్పకు వంద సంవత్సరాల వయసు ఉ ంటుంది. ఈయన శనివారం మండలంలోని శ్రీ బేటరాయస్వామి కొండ మార్గం గుండా నడుచుకుని వెళ్లి కొండపై ఆలయంలో వెలసిన శ్రీ వేట వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఉన్న భక్తులు తాతను చూసి ఆశ్చర్యంకు గురయ్యారు. మొత్తానికి వందేళ్లు అయినా తనలో స్వామివారి పట్ల ఉన్న భక్తిని వేటప్ప చాటుకున్నారు.

ఇలా ఉంటే ఎలా సారూ !!

- వెండుగంపల్లిలో రోడ్లపైనే మురుగునీరు !!

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మండలంలోని పంచాయతీ కేంద్రమైన వెండు గంపల్లిలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. గ్రామంలో డ్రైనేజీలు పూర్తిస్థాయి లో లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తోంది. దీనికితోడు రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు సైతం ఏపుగా పెరిగాయి. పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారి మురుగునీరు రోడ్డుపై వస్తుండడంతో గ్రామస్తులు వాపోతున్నారు. ఇలా ఉంటే జ్వరాలు ప్రబలడం ఖాయమని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా చూడాలని కోరుతున్నారు.

లయన్స్‌క్లబ్‌చే కంటి వైద్య శిబిరం

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

కుప్పం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో స్థానిక పిఇఎస్ వైద్యశాలే కుప్పంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 120మంది శిబిరంకు హాజరు కాగా వైద్యులు 15మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. రోగులకు లయన్స్‌క్లబ్ వారు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, ప్రొఫెసర్ సీతారాం, వైస్ ప్రెసిడెంట్ సెల్వం, అడ్మినిస్ట్రేటర్ చరణ్, సభ్యులు

రేపు వెదురుకుప్పంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక

చిత్తూరురూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

వెదురుకుప్పం మండలం ప్రధానకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఈనెల 13వ తేది సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేసారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు

శాంతిపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శాంతిపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతిని ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ జనార్దన్ రెడ్డి కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథ నాయుడు సింగిల్ ఉండే ఛైర్మన్ గోపాల్ రాజేంద్ర గిరి మంజునాథ్ గౌడు నాగరాజు ప్రసాద్ శ్యామలమ్మ తో పాటు పాలూరు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు .

19న చిత్తూరులో ఎపిటియుసి జిల్లా మహాసభలు

పలమనేరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

ఆల్‌ఇండియా ట్రేడ్ యూనియన్ 14వ మహాసభలు ఈ నెల 19న చిత్తూరులో నిర్వహిస్తున్నట్లు జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్. నాగరాజు తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలు పలమనేరు మహాత్మా గాంధీ పార్కులో ఎపిటియుసి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ మహాసభలకు అన్ని వర్గాల కార్మికులు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై చర్చిస్తామని, నిత్యావసర సరుకులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ప్రతి కార్మికునికి ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ అమలు చేయాలని, కార్మికులు సాధించుకున్న చట్టాలు, హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు చెన్నకేశవులు, మంజునాథ, శ్రీనివాసులు, బాబు, మురళీమోహన్, గోపి, రమేష్, మహేష్, గుర్రప్ప, అరుణ, అంగన్‌వాడి యూనియన్ అధ్యక్షురాలు శాంతి, హమాలీ యూనియన్ నాయకుడు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ బ్రాండ్ అంబాసిబర్‌గా నరసింహులు

పలమనేరు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

పలమనేరు మున్సిపాల్టీ స్వచ్ఛ సర్వేక్షణ బ్రాండ్ అంబాసిడర్‌గా పలమనేరు పరిరక్షణ సమితి (పిపిఎస్) అధ్యక్షుడు టిఎల్ నరసింహులు నియమితులయ్యారు. దీంతో శనివారం ఆయనను పరిరక్షణ సమితి కార్యాలయంలో నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాల్టీని పరిశుభ్రతతో తీర్చి దిద్దడానికి ప్రజల్లో అవగాహన పెంచేందుకు మున్సిపల్ అధికారులతో కలిసి అంకిత భావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు పరిరక్షణ సమితి మద్దతు ఎప్పుడూ ఉంటుందని వివరించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, కమీషనర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఆనందబాబు, వి.నారాయణ, రామచంద్ర, సన్నీరాజ, రాఘవయ్య, శ్రీపురం సీతారామయ్య, పొన్ముడి, రెడ్డెప్పనాయుడు, నాగప్ప, జగన్నాథ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు జయంతి

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త



కుప్పం పురపాలక సంఘ పరిధిలోని సామగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు గిరిజశ్రీ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. తెలుగు ఉపాధ్యాయులు గాలి సురేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు ఫూలే గొప్ప సంఘ సంస్కర్త, సామాజిక విప్లవ కారుడనీ చదువే ప్రగతికి మూలమని గుర్తించి బాలికల కోసం, అణచివేయబడ్డ వర్గాల కోసం ఫూలే దంపతులు పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. సత్య శోధక సమాజ్ ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలకు, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. అనంతరం విధార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, సాయిగిరీష్, విజయనిర్మల, రోజా రమణి, గాయత్రి దేవి, శాంత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

వి.కోట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:



జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.వి.కోట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన జయంతి వేడుకలలో శాసనస భ్యులు అమర్నాథరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి బా చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఒక సంఘసంస్కర్త మాత్రమే కాదు భారత సమాజాన్ని తిరిగి నిర్మించాలని ధైర్యమైన కలను కన్నా తొలి ఆధునిక తత్వవేత్త అని కొనియాడారు,స్త్రీ విద్య సమాజ మార్పుకు మూల ఆధారంగా భావించిన మేధావిగా అభివర్ణించారు.అనంతరం జ్యోతిరావుపూలే సేవలను ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ వి బాలాజీ, రాజన్న,రామచంద్ర నాయుడు, రాంబాబు,రంగనాథ్,సోమశేఖర్, కొంగాటం విజయ్,ధీరజ్,శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతులకు విద్యుత్ వంద యూనిట్లు ఉచితంతో హర్షం

రామకుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

సమాజంలో బడుగు బలహీన వర్గాలైన సంచార జాతులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వంద యూనిట్లు ఉచితంగా జీవో విడుదల చేయడంతో సంచార జాతులు నేతలు వర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గతంలో కుప్పం పర్యటన విచ్చేసిన ఆమెకు సంచార జాతులు కులస్తులు విద్యుత్ వంద యూనిట్లు ఉచితంగా అందించాలని వినతిపత్రం అందజేశారు. ఈమెరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ప్రకటన విడుదల చేసింది. దీంతో నారా భువనమ్మకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వర్షం తెలిపిన వారిలో సుబ్రహ్మణ్యం, బయప్ప, రమేష్, నాగరాజు, వెంకటాచలపతి, మురళి, నరేంద్ర, రాజప్ప తదితరులు ఉన్నారు

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

రామకుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

జ్యోతిరావు పూలే 119వ జయంతి వేడుకలను రామకుప్పంలో ఘనంగా నిర్వహించారు. శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళ మహిలోదార్కు మహిళోద్ధరణను కృషి చేశారన్నారు. బడుగు బలహీన కులాల ప్రజలకు, ఇతర కులాల సమాన హక్కులను కల్పించేందుకు పోరాటం చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన సంఘాల్లో అన్ని మతాలు కులాల ప్రజలు కూడా చేర్చాలని పిలుపునిచ్చారన్నారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాల ప్రారంభించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, జిల్లా నేత నారాయణ చారి, నేతలు సీతాపతి, కామరాజ్ నాయక్, గంట్లప్ప గౌడు, నరసింహుల, చిన్నకృష్ణ, చలపతి, విశ్వనాథ్, రవిరెడ్డి, రఘు, వెంకటాచలం, టీవీ రవి, విజయ రెడ్డి, మనోహర్, అవినాష్ , గజేంద్ర, బాలరాజు,సుబ్రి, జ్ఞాన శేఖర్,ఆదిల్, భాస్కర్, మంజునాథ్, సురేష్, సాగర్ రెడ్డి, పద్మమ్మ, గీతమ్మ ,సుగుణ పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎం చంద్రబాబు భరోసా

రామకుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలైన నిరుపేదలకు సీఎం చంద్రబాబు నాయుడు అండగా ఉండి సీఎం సహాయ నిధి ద్వారా వారికి భరోసానిస్తున్నారని టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి పేర్కొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్సలు పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన మురుగన్ కు 30 వేల786, మునేంద్రమ్మ కు 58 వేల 824 రూపాయలను చెక్కును అందించారు. సీఎం సహాయనిధి ద్వారా వేల కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించి వారి కుటుంబాలను ఆర్థికంగా తోడ్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, నేతలు గజేంద్ర, అవినాష్, భాస్కర్, బాలరాజు ,సుబ్రి, ఆదిల్, మంజునాథ్, సురేష్, పవన్, గీతమ్మ ,పద్మమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

22న సామూహిక ఉపనయన కార్యక్రమం

చిత్తూరురూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

చిత్తూరునగరం, గిరింపేటలోని శ్రీ శంకరబ్రాహ్మణ సేవా సమితి ప్రాంగణంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 22న బుధవారం సామూహిక ఉపనయన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బ్రాహ్మణ సంఘ నాయకులు ఎంజి రామభద్ర తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సామూహిక ఉపనయనాలు పెద్దఎత్తున అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆరోజు గణపతి పూజ రుద్రాభిషేకం కామాక్షి అమ్మవారికి కుంకుమార్చన, మతాచార్యుల వైభవాల గురించి ప్రవచనాలు వుంటుందన్నారు. ఉపనయనం చేయదలచిన వారు శ్రీశంకర బ్రాహ్మణసంఘం వారిని సంప్రదించాలని సూచించారు. పై ఆధ్యాత్మిక కార్యాక్రమాల్లో బ్రాహ్మణ కుటుంబసభ్యులందరూ తప్పక పాల్గొని జగద్గురు శ్రీ ఆదిశంకరఉల శుభాశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర అధ్యక్షులు సూర్యప్రకాష్, సంతపేట శ్రీరామ్ సత్యనారాయణశర్మ, గిరింపేట రవీంద్రమూర్తిశర్మ, శ్రీధర్‌శర్మ, మురకంబట్టు భాస్కర్ జయంతి మోహన్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

కర్లింగ్ పోటీల్లో ఎస్‌పీడబ్ల్యూ విద్యార్థినుల సత్తా.. జాతీయ స్థాయికి ఎంపిక

తిరుపతి విద్య ఏప్రిల్ 11 ప్రభాత వార్త

శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల (టీటీడీ) విద్యార్థినిలు కర్లింగ్ క్రీడలో విశిష్ట ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఏప్రిల్ 4 నుంచి 5వ తేదీ వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు పీవీఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 6వ ఆంధ్రప్రదేశ్ జూనియర్, సీనియర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్2026 పోటీలలో వారు పలు పతకాలు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. భువనేశ్వరి మాట్లాడుతూ, జాతీయ స్థాయికి ఎంపిక కావడం రాష్ట్రానికి, టీటీడీ సంస్థకు గర్వకారణమని తెలిపారు. జేఈఓ, డీఈవో పర్యవేక్షణలో విద్యార్థినిలకు విద్యతో పాటు క్రీడల్లోనూ తగిన శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.కర్లింగ్ వంటి క్రీడలో ఓర్పు, సమతుల్యత, చురుకుదనం, నియంత్రణ వంటి లక్షణాలు అవసరమని, ఇలాంటి క్రీడలో రాణించడం విద్యార్థినిల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణులను ,ఫిజికల్ డైరెక్టర్ సాయి సమితిని అభినందించారు.పోటీల్లో వై. స్వాతి లక్షి ్మ, టి. హర్షిత, ఎమ్. పక్కీరమ్మ, ఎన్. పూజిత గోల్డ్ మెడల్స్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కాగా, పి. జీవిత సిల్వర్ , బ్రాంజ్, ఆర్. రిషిత బ్రాంజ్ మెడల్ సాధించారు.

అమర్ పర్యటనతో వైసిపిలో వణుకు: టిడిపి నేతలు

వి.కోట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

మండల పరిధిలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి చేపట్టిన మీ ఊరికి మీ ఎమ్మెల్యే కార్యక్రమం నాలుగు రోజులు పాటు గ్రామాల్లో ప్రజల నుండి లభించిన విశేష స్పందన చూసి వైసిపి శ్రేణులకు వణుకు పుట్టిందని మండల టిడిపి నేతలు తెలిపారు. శనివారం మండల టిడిపి శ్రేణులు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకట గౌడ పత్రికాముఖంగా ప్రస్తుత ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేపట్టిన మీ ఊరికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.

ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజానాయకుడు ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని వారిపై బురద చల్లాలని ప్రయత్నించడం అవివేకం అన్నారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇటువంటి చౌకబారు ప్రకటనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రజలను కలిస్తే సూపర్ సిక్స్ పథకాల అమలు విషయం తెలుస్తుందన్నారు. గత వైసిపి పాలనలో తప్పుడు కేసులు బనాయించి నాయకులను ఇబ్బందులకు గురిచేసినది ఎవరో ప్రజలకు తెలుసు అన్నారు.

ఇప్పటికైనా వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న తో పాటు మండల టిడిపి నేతలు రామచంద్ర నాయుడు,రంగనాథ్, రాంబాబు,కూటమి నేతలు విజయ్,కుచ్చల రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి రోడ్లకు మహర్దశ: ప్రత్యేక నిధులు మంజూరు

శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఆర్అండ్‌బి రోడ్లకు నిధుల మహర్ధశ వచ్చింది. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో రోడ్లకు రూ. 400కోట్లుతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి రహదారులు, భవనాల శాఖ మంత్రిగా ఉన్నపుడు పలు పంచాయతీరాజ్ రోడ్లను ఆర్అండ్‌బిలో కలిపి నిదులు మంజూరు చేయించారు. తరువాత రోడ్ల గురించి పట్టించుకోలేదు. ముఖ్యంగా ఐదేళ్ల వైకాపా లపాలనలో ఆర్ఆండ్ రోడ్లే కాకుండా పంచాయతీ రోడ్లను కూడా పట్టించుకోలేదు. ఇటీవల ప్రధానరోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ నేపధ్యంలో శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తమ నియోజకవర్గంలోని రోడ్లకు సంబంధించి సంబంధిత శాఖ మంత్రిలో చర్చించిన తరువాత కొన్ని రోడ్లకు నిధులు మంజూరు చేసారు. గతంలో శ్రీకాళహస్తి-పల్లం రోడ్డును రూ. 13కోట్లతో నిర్మించిన కాంట్రాక్టర్ చనిపోయినా నిధులు మాత్రం మంజూరు కాలేదు. ప్రస్తుతం ప్రయాణానికి ఇబ్బందిగా ఉన్న కొన్ని రోడ్లకు నిధులు మంజూరు ఆయినట్లు సంబంధిత అధికారి తెలిపారు. ప్రస్తుతం

రూ.400కోట్లుతో ప్రతిపాదనలు

శ్రీకాళహస్తి నుంచి దొమ్మరపాళెం వరకు రోడ్డు అద్వాన్న స్థితిలో ఉంది. సుమారు ఒకటిన్నర కిలో మీటర్ రోడ్డును బాగు చేయటానికి రూ. 75లక్షలు మంజూరు అయ్యింది. శ్రీకాళహస్తి మండలంలోని జంగాల పల్లి మద్దిలేదు రోడ్డుకు రూ. 40లక్షలు మంజూరు అయ్యాయి. ఇక రామాపురం కూడలి నుంచి ముసలిపేడు రూ. 2.12కోట్లు మంజూరు చేసారు. కాగా భైరాజుకండ్రిగ నుంచి రామాపురం ప్రాజెక్టుపై రామాపురం వరకు రూ. 2.3కోట్లు మంజూరు అయ్యింది. మున్సిపల్ కార్యాలయం నుంచి రాజీవ్‌నగర్ వరకురూ. 2.5కోట్లు మంజూరు అయ్యాయి. గతంలో పనులు చేసి నిధులు మంజూరు కాలేదు. నిర్వహణకు సంబంధించి రూ. 50లక్షలు నిదులు విడుదల కాలేదు. అలాగే పలు రోడ్లు ఇప్పటికి మట్టి రోడ్లుగానే మిగిలి ఉ న్నాయి. వేలవేడు గంగల పూడి రోడ్డును బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో ప్రతిపాదించారు. కానీ భూసేకరణకు సంబందించి ప్రతిపాదన ఉంది. కాగా గోవిందరావు పల్లి -మామిడి గుంటరోడ్డు 6.3కిలో మీటర్లు రోడ్డునురూ. 6కోట్లతో ప్రతిపాదనలు సిద్దం చేసారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే జయంతి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మహాత్మాజ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలను పార్టీ అధ్యక్షుడు జి. విజయకుమార్ నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుదీర్‌రెడ్డి సూచనలతో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా విజయకుమార్‌నాయుడు మాట్లాడుతూ పూలే వారి సతీమణి మహిళలకు విద్యఉంటేనే అన్ని రంగాలలో రాణించగలరని బావించి మహిళలకు విద్యను నేర్పించటంలో ముఖ్యభూమిక పోషించారన్నారు. బడుగుబలహీన వర్గాల అభివృద్దికి ఎనలేని సేవలందించారన్నారు. కులమతాలతో సంబంధం లేకుండా సమానత్వం కోసం ఎంతో పోరాడారన్నారు. కూటమి ప్రభుత్వం జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుటకు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీకి చెందిన బీసీ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులురెడ్డిని పార్టీ కార్యకర్తల సారధ్యంలో ఘనంగా సత్కరించారు. అలాగే మహిళా నాయకురాలు మాజీ పార్టీ పట్టణ అధ్యక్షురాలు బి. రేణుకాదేవిని కకూడా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరం రమేష్, కంఠా రమేష్, ఖలీల్, శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్‌బ్యాంకు చైర్మెన్ షేక్ ఖాదర్‌బాషా, ఆర్ముగం మహిళా సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి జేపసి ఎన్నిక ఏకగ్రీవం

తొట్టంబేడు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి జేపసి చైర్మెన్‌గా చెంచురత్నం యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇక్కడి ఎపి ఎన్‌జిఓ భవన్‌లో జరిగిన ఎన్నికల్లో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సి. వెంకటకృష్ణయ్య, సహాయ చైర్మెన్‌గా కె. వెంకటాద్రి, వైస్ చైర్మెన్లుగా శివ ప్రసన్నకుమార్, ప్రసాద్‌రావు, వెంకయ్య, సహాక కార్యదర్శులుగా రామదాసు, సందీప్, అనందబాబు, , హేమంబరధర్‌రావు, కోశాధికారిగా శ్రీనివాసులు, కార్యనిర్వాహక సభ్యులుగా అరుణ, పిజి గణేష్‌బాబు, రాజశేఖర్, కన్నయ్య, దీపిక, నరేష్, , గోపాల్, శ్రీదేవి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ, కెవిబిపురం, ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, అర్బన్ మండలాలకు సంబందించినఅ న్ని శాఖల ఉద్యోగులు హాజర య్యారు. జేపసి కార్యవర్గం ఏకగ్రీవంగా ప్రశాంతంగా నిర్వహించుటకు సహాకరించిన ఉద్యోగులకు నూతన కమిటి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా కొత్త కమిటిని సత్కరించారు. ఈ ఎన్నికలకు ముఖ్యఅతిధులుగా తిరుపతిజిల్లా జేపసి చైర్మెన్ సురేష్‌బాబు, కార్యదర్శి వెంకటముని హాజరయ్యారు. రాష్ట్ర చైర్మెన్ విద్యాసాగర్‌రావుకు సమాచారం అందించారు. ఆయన సజావుగా ప్రశాంతంగా జరిగిన ఎన్నికైన కమిటిని అభినందించారు.

విద్యకు మించిన విప్లవం లేదు

తొట్టంబేడు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గుండేలిగుంట ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునితిరుమలయ్య శనివారం అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పూలే సమాజంలోని అసమనతలను ఎదురించి పోరాడి అనగారిన కులాల విద్యాభివృద్దికి ఎంతో కృషి చేసిన సంఘసంస్కర్త అన్నారు. అదేవిధంగా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు బి. చెంచయ్య మాట్లాడుతూ సమాజంలో పదితరాల పేదరికాన్ని రూపుమాపే శక్తి విద్యకు ఉందని ఆ విద్యను పూలే ప్రజలకు అందిచిన వారన్ని విద్యార్దులకు దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, భాస్కరయ్య, ఢిల్లిబాబు, రమేష్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పెద్దకనపర్తిలో...

తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామంలోని గ్రామస్దులు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్బంగా పూలే సామాజిక పోరాటాలను గురించి కొనియాడారు. ఈ కార్యక్ర మంలో చలపతి, సురేష్, వెంకటస్వామి, పోతురాజు, కృష్ణయ్య, వెంకటేశ్వరరావు, గురవయ్య శ్రీనివాస్, రత్నయ్య, వర్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ సంబరాలు

శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 ప్రభాతవార్త

కిసాన్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 90 సంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్. బత్తయ్యనాయుదు, తిరుపతి జిల్లా కిసాన్ అధ్యక్షుడు కె. జనార్దన్ రెడ్డి 9 మంది రైతులను ఘనంగా దుశ్శాలువలతో సత్కరించారు. ఈ ఆయనతో పాటు రవికుమార్, వెంకటముని, వడివేలు, గోపి, శెట్టిపల్లి. వ, ఎస్. నాగూర్య్య, సురేష్‌లు ఉన్నారు.

బడుగుల ఆత్మబంధువు మహాత్మా పూలే : కంచర్ల శ్రీకాంత్

కుప్పం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

బడుగుల ఆత్మబంధువు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మెన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మెన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో పూలే 199వ జయంతి సందర్బంగా పూలే చిత్రపటానికి వారు పూజలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంటరానితనం, కులవివక్ష నిర్మూలన, స్త్రీ విద్యకోసం పోరాడిన సంఘ సంస్కర్త పూలే అని పేర్కొన్నారు. ఆయన జీవితం స్పూర్తిదాయకం అన్నారు. బడుగుల రాజ్యాధికారం, హక్కుల కోసం పూలే కృషి చేశారన్నారు. దేశంలో తొలి ఉపాధ్యాయురాలు అయిన సావిత్రి బా పూలే కూడా మహిళల విద్య కోసం ఎంతో విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆ ఆదర్శ దంపతుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పికెఎం ఉడా చైర్మెన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, కన్వీనర్ ఆర్. చ ంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, ఎసిఐపిసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, కడ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర, సుగుణమ్మ, సతీష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన న్నన్ తదితరులు పాల్గొన్నారు.

మూడుసారి జేపసి చైర్మెన్‌గా చెంచురత్నం

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి తాలుకా ఏపి జేపసి ఎన్నికల్లో చెంచురత్నం యాదవ్ మూడవ సారి ఏకగ్రీవంగా చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఉద్యోగ సంఘాలకు బాసటగా చెంచురత్నం యాదవ్ పని చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖలో ఉంటున్న ఆయన అన్ని వర్గాలను ఆకట్టుకుంటూ తన విధులను నిర్వహిస్తున్నారు. జేపసి ఎన్నికలు శనివారం ఏపి ఎన్‌జిఓ భవన్‌లో జరిగాయి. ఈ సందర్భంగా చెంచుతర్నం యాదవ్‌ను అన్ని ఉద్యోగ సంఘాలు కలసి మూడవసారి చైర్మెన్‌గా ఎన్నుకున్నారు. ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంపాయిస్ యూనియన్ జిల్లా ప్రదాన కార్యదర్శిగా శ్రీకాళహస్తి ఎన్‌జిఓ సంఘాధ్యక్షులుగా ఉంటున్నారు. ఆయన ఏ పదవి చేపట్టిన విజయవంతంగా విధులు నిర్వహిస్తారు. ఎపిఎన్‌జివో సంఘాధ్యక్షుడుగా కూడా మూడవ సారి పదవి బాధ్యతలు చేపట్టారు. ఓ వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగుల సమస్యలపై రాజీ లేని పోరాటం సాగిస్తున్నారు. రాష్ట్ర సంఘాదేశాలను ఆచరిస్తూ ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ స్థానికంగా ఉన్న ఉద్యోగుల్లో ఎవరికి ఏ అవసరం వచ్చినా సమస్య వచ్చినా 'నేనున్నానని' ముందుకు వచ్చే చెంచురత్నం యాదవ్‌ను మూడవ సారి జేపసి చైర్మెన్‌గా ఎన్నుకున్నారు.,

ప్రభుత్వ సహాకారం అద్భుతం:డిఏలను విడుదల చేసి ఆదుకోవాలి:

నూతనంగా మూడవ సారి జేపసి చైర్మెన్‌గా ఎన్నికైన చెంచురత్నం యాదవ్‌ను ప్రభాతవార్త కలసినపుడు ఆయన మట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్యోగ సంఘాల సమస్యలపై స్పందించటమే కాకకుండా వారికి రావాల్సిన బకాయిలను దశల వారిగా చెల్లించుటకు చొరవ చూపటం ముదావహం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం కొన్ని సంవత్సరాల నుంచి బకాయిలు పెరుకుపోగా కూటమి నాయకులు ఉద్యోగుల బాధలను గుర్తించి ఇప్పటికే ఒరెండు విడదల్లో కొంత సొమ్మును విడుదల చేసి ఆదుకున్నారని అయితే పెండింగ్‌లో ఉన్న డిఏలకు సంబంధించి స్పందించాల్సి ఉందన్నారు. అలాగే పిఆర్‌సి కమిషనర్ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని కోరారు. రెండు విడతల నిదులు విడుదల చేసి ఆదుకున్న ప్రభుత్వం ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల గ్రాట్యూటిని మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. తనను జేపసి చైర్మెన్‌గా ఎన్నుకొనుటకు సహాకరించిన రాష్ట్ర చైర్మెన్ విద్యాసాగర్‌కు తనను మూడవసారి ఎన్నుకున్న ఉద్యోగులకు సదా ధన్యవాదాలు తెలిపారు.

ఎంప్లాయిస్ యూనియన్ వజ్రోత్సవాలకు ఆహ్వానం

శ్రీకాళహస్తి,ఏప్రల్ 11 ప్రభాతవార్త

ఎపియస్ ఆర్‌టిసి యూనియన్ వజ్రోత్సవాలను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు డెప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రభాకర్ శనివారం తెలిపారు. ఒంగోలులో నిర్వహించే వజ్రోత్సవాలకు శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపో ఎంప్లాయిస్‌యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులును ఆహ్వానించారు. ఎంప్లాయిస్ యూనియన్ ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్బంగా భారీ ఎత్తున సంబరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్బంగా యూనియన్ నాయకులు గౌరవాధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులును దుశ్శాలువతో సత్కరించారు. ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమాల్లో ఆవుల ప్రభాకర్‌తో పాటు ప్రాంతీయ కార్యదర్శి మస్తాన్, శ్రీధర్‌రాయల్, పసుపులేటి శ్రీనివాసకుమార్, పిఆర్‌బాబు, ఆర్ఎస్ నాయుడు, సతీష్‌నాయుడు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అడ్డంకులు: ఇద్దరిపై కేసు

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని ఓ ఆయిల్ మిల్ వద్ద విధులు నిర్వహించటానికి వెళ్ళిన తమను అడ్డుకున్నారని మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సిఐ నాగరాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 7వ తేదిన తమకు అందిన ఫిర్యాదు మేరకు తాను తిరుపతి ఫుడ్ శాఖకు చెందిన అధికారి తనిఖీకి వెళ్ళగా ఆర్‌డి శ్రీధర్, ఆయన కుమారుడు ఆర్‌డి యోగానంద్‌లు అడ్డుకున్నారని పేర్కొన్నారు. అంతేకాక ఈ నెల 10న ఫ్యాక్టరీ సీజ్ చేయటానికి వెళ్ళగా మహిళలు కూడా తమ విధి నిర్వహణకు అడ్డుకున్నారని అభ్యంతరం చెప్పారని కమిషనర్ భవాని ప్రసాద్ ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సిఐ నాగరాజు తెలిపారు.

విఎం పల్లిలో విస్తృత తనిఖీలు

18 ద్విచక్రవాహనాలు స్వాధీనం

తొట్టంబేడు,ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని విఎంపల్లిలో శనివారం మెగా కార్డినల్ సర్చ్ (విస్తృత తనిఖీలు) నిర్వహించి నట్లు డివైయస్‌పి నరసింహ మూర్తి మీడియాకు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న మాదక ద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉన్నతా ధికారుల ఆదేశాలతో పుణ్యక్షేత్రం లో విస్తృతదాడులు తనిఖీలు నిర్వహి స్తున్నట్లు డివైయస్‌పి వివరిచారు. విఎంపల్లిలో నిర్వహించిన తనిఖీల్లోసరైన రికార్డుల్లేని 18 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అలాగే ఇక్కడ నివసిస్తున్న రౌడీలు, అనుమానితులును, ఎలాంటినేరాలలో పాల్పడకుండా ఉండాలని వార్నింగ్ ఇవ్వటం జరిగినట్లు డివైయస్‌పి నరసింహామూర్తి వివరించారు. ఈ తనిఖీల్లో టూటౌన్ సిఐ నాగరాజు, రూరల్‌సిఐ ఇబ్రహీం, బుచ్చినాయుడు కండ్రిగ సిఐ తిమ్మయ్య, టౌన్ ఎస్ఐ రవి, శ్రీకాళహస్తి వన్‌టౌన్ ఎస్ఐ స్వాతి 2 టౌన్ ఎస్ఐ రామాంజనేయులు 2 టౌన్ ఎస్ఐ జ్యోతి, రూరల్ ఎస్ఐ వెంకటేశ్, రూరల్‌ఎస్ఐ ఇమ్మాన్యూయల్ బుచ్చినాయుడు కండ్రిగ ఎస్ఐ హరి ప్రసాద్, తొట్టంబేడు ఎస్ఐ బాలకృష్ణ 35 మంది సిబ్బంది పాల్గొన్నారు.

స్కిమ్స్ కళాశాలలో పూలే జయంతి

శ్రీకాళహస్తిరూరల్,ఏప్రిల్ 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి పంచాయతీ పరిధిలోని స్కిమ్స్ ఎంబిఏ కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతిని కరస్పాండెంట్ మిద్దెల హరి సారధ్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సామాజిక కర్త, సంఘసేవకుడుగా జ్యోతిరావుపూలే సేవలందించారన్నారు. సమాజంలో వెనుకబడిన ప్రజలు, మహిళల అభ్యున్నతి కి అందించిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపల్ గీతాదేవి, విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే

పుత్తూరు రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహత్మజ్యోతిరావుపూలే, అంబేడ్కర్ ట్రస్టు ట్రెజరీ కుప్పయ్య తెలిపారు. మహత్మ జ్యోతిరావుపూలే జయంతిన పుత్తూరు అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితరం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలు పెరగనిపోరాటం చేశారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్పూర్తి ప్రధాతగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, మహత్మజ్యోతిరావు పూలేను యువతస్పూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో నాగేంద్రరావు, వెంకటేష్, మహేష్, నందయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

షాదీమహల్ అభివృద్ధికి పాటుపడండి

కొత్త కమిటీకి ఎమ్మెల్యే సూచన

పుత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : పట్టణంలోని షాదీమహల్ అభివృద్ధికి పాటుపడాలని కొత్తగా నియమితులైన షాదీమహల్ డైరక్టర్‌లకు ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ సూచించారు. శనివారం ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో నూతనంగా నియమితులైన షాదీమహల్ డైరక్టర్లు అమీర్ జాన్, నసూల్లా, రఫీ, అలీషా, ముంతాజ్‌బేగమ్‌లు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దారు, మైనార్టీ శాఖాధికారుల సమక్షంలో షాదీమహల్‌ను డైరక్టర్లు తమ అధీనంలోకి తీసుకోవాలని తెలిపారు. వర్గ విభేదాలు లేకుండా ముస్లిమ్‌లంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, యూనిట్ ఇన్‌ఛార్జ్ బాబునాయుడు, ముస్లిమ్ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజా పీర్, నగరి నియోజకవర్గ ముస్లిమ్ మైనార్టీ అధ్యక్షుడు నబీ మస్తాన్, పట్టణ అధ్యక్షుడు ఐటిసి రఫీ, ఇంకా కరీమ్, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్ధులకు క్రీడలు, విద్య తప్పనిసరి

ఎంఎల్ఏ పులివర్తి నాని

చంద్రగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

విద్యార్ధులకు విద్యతో పాటు క్రీడలు తప్పనిసరి అని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ స్టేడియం పనుల పురోగతిని శనివారం ఆయన శాప్ చైర్మన్ రవి నాయుడు, హాకీ క్రీడాకారిణి రజనితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వస్తే చంద్రగిరి క్రీడల హబ్‌గా మారుతుందని అన్నారు. ఇందులో వెయిటింగ్ హాల్, క్రీడా మైదానం, విశ్రాంతి గది, జిమ్ గది నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయినట్లు తెలిపారు. ఈ క్రమంలో కాంట్రాక్టర్‌కు కొన్ని సూచనలు చేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, సింగిల్ విండో అధ్యక్షుడు రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, పట్టణ అధ్యక్షుడు సక్కూరు ధనంజయ రెడ్డి, నాయకులు కడియాల రవితేజ యాదవ్, మంగాపురం భాస్కర్, పాదిరి చంద్రారెడ్డి, మండలం లోకేష్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

చంద్రగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

స్థానిక టవర్ క్లాక్ వద్ద శనివారం బడుగు బలహీన వర్గాల అభ్యుదయ సామాజిక వేత్త మహాత్మా జ్యోతీరావ్ పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతీ రావ్ పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళు లర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయితగా దేశానికి, దేశంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మార్గదర్శకుడిగా జ్యోతీరావ్ పూలే విశిష్ట సేవలందించినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షుడు కె.వెంకటముని, ప్రధాన కార్యదర్శి రాగూరి చంద్రశేఖర్, స్వమాక్స్ సిఈఓ సంగీతం విశ్వనాథ్, డాక్యుమెంట్ రైటర్ సిఎం కేశవులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మస్తాన్, దొరస్వామి, కాకి ముని రాజ, టిఎ ప్రసాద్, ఇందు శేఖర్, మోహన్‌రాజు, మన్సూర్, హరి, ఎస్.వెంకటాద్రి, పాల్గొన్నారు.

చంద్రగిరిలో క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి సిద్ధం

తిరుపతి క్రీడ, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

చంద్రగిరిలో ఈనెల 15వ తేదీన రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రారంభించబోయే స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడు క్రీడా వికాస కేంద్రాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నానితో శాప్ చైర్మన్ రవి నాయుడు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని, రవి నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఈ క్రీడా వికాస కేంద్రాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ నిధులు మంజూరు చేసి తక్కువ సమయంలోనే నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో హాకీ కోర్టు, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ కోర్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. చంద్రగిరి పరిసర ప్రాంతాల్లోని క్రీడాకారులకు సాధనకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం, అధికారులతో కలిసి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంటపాత్రలు వితరణ

వడమాలపేట, ఏప్రిల్ 11 ప్రభాతవార్త: మండలంలోని ఎస్వీ పురంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 6 వేలు విలువ గల వంటపాత్రలు వితరనగా ఇచ్చారు. ఎస్వీ పురం గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ తన తండ్రి వెంకమరాజు తొలి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా అందజేస్తున్నట్లు దాత తెలిపారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యులు ఓంకార్ దాతను అభినందించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ శ్రద్ధగా చదివిఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో నరేష్, ఉపాధ్యాయులు రంగయ్య, నరసింహారెడ్డి, సుదర్శన్, సూర్యప్రకాష్, అనురాధ, గ్రామస్తులు వెంకయ్య పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సీతారాములు కళ్యాణోత్సవం



పులిచెర్ల, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలోని శ్రీసీతారాముల వారి కళ్యాణోత్సవ సందర్భంగా ఉదయం స్వామి వారికి గణపతి ప్రార్ధన, కలస స్థాపన, గజవ రోహణం, అభిషేకం హోమం, పూర్ణావతి, మహ మంగళ హారతి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. రాత్రి 7:30 గంటలకు వైభ వంగా సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించారు. ఉదయం గ్రామస్తుల తరపున సీతారాముల వారికి అభిషేకం నిర్వహించారు. రాత్రి కల్యాణోత్సవం గోటూరి జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు, చంద్రారెడ్డి వాళ్ళ కుటుంబ సభ్యులు కళ్యాణోత్సవానికి ఉభయదారులుగా వ్యవహరించారు. అన్నదాన దాతలుగా గోటూరి అమర్నాధ రెడ్డి వాళ్ళ కుటుంబ సభ్యులు నిర్వహించారు.

ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు

తడ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:
సూళ్లూరుపేట స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు ఈనెల 8వ తేదీ నుండి 23వ తేదీ వరకు 15 రోజులపాటు పౌష్టికార పక్షోత్సవాలు అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్న అందులో భాగంగా కారూరు కొత్త కుప్పం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. సిడిపిఒ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ పిల్లలకు అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించటంతో పాటు ప్రస్తుత కాలంలో పిల్లలు సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారని అది వారి మానసిక వికాసం పై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ కు పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం ప్రేమపూర్వకంగా గడపాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

మున్సిపాలిటీలో 36కు పెరగనున్న వార్డులు
పెరిగిన ఆశావహులు

వెంకటగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
మున్సిపాలిటీలో 25 నుండి 36 వార్డులకు పెరగడంతో పోటీ చేసే ఆశావాహంలో సంఖ్య కూడా పెరిగింది. తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసేందుకు అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నారు. గతంలో 25 వార్డులలో వైసిపి విజయం సాధించింది. వైసిపి వారు కూడా మున్సిపాలిటీ వార్డుల టికెట్ కోసం పోటీ పడుతున్నారు. బాగా పని చేసే మంచి పేరు తెచ్చుకున్న వారికే టికెట్లు ఇస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నాయకులకు ఉద్బోధించారు. మున్సిపాలిటీలో తెలుగుదేశం జెండా ఎగరవేయాలని ఎమ్మెల్యే రామకృష్ణ పట్టుబట్టి ఉన్నారు. మున్సిపాలిటీ టికెట్ల కోసం వైసిపి టిడిపి ఆశ వాళ్ళ సంఖ్య పెరుగుతుంది.

కోళ్లమిట్టలో భారీ అగ్నిప్రమాదం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని కోళ్ల మిట్టప్రాంతంలో కట్టెల దొడ్డిలో శనివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మల్లికార్జున రెడ్డికి చెందిన కట్టెల దొడ్డిలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొనికట్టెల దొడ్డి మొత్తం దగ్ధమైంది. జనావాసాల మధ్య ఈ కట్టెలదొడ్డి ఉండడంతో చుట్టుపక్కల ఉన్న ప్రజలు భయంతో ఇళ్లలోంచి వెలుపలకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియకుండా ఆందోళన గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్ని మాపకదల సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని మంటలు ఆర్పేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. మూడు గంటల సేపు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించి చివరకు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. జనావాసాలమధ్య కట్టలు ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టాలనికోళ్ల మిట్ట ప్రాంతవాసులు కోరుతున్నారు.

జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు

వెంకటగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
ప్రతి ఒక్కరు జ్యోతి జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు తెలిపారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా టిడిపి కార్యా లయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మన దేశం లో జన్మించిన మహోన్నత వ్యక్తుల ఆశయాలు, ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. మహాత్మ జ్యోతిబాపూలే మహిళల విద్యకు అందించి వారి అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ముగ్గురు మహోన్నతమైన వ్యక్తుల జన్మదిన వేడుకలు జరుపుకుంటామని, అందులో ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిబాపూలే జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో పూలు అమ్ముకునే కుటుంబంలో మహాత్మా జ్యోతిబా ఫూలే జన్మించారని తెలిపారు. ఆనాడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న సామాజిక రుగ్మతల్లో అస్పృశ్యత ఒకటి. మహాత్మ జ్యోతిబాపూలే అప్పుడున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకు న్నారన్నారు. విద్య ద్వారా సమాజంలో గుర్తింపును పొందారన్నారు. అగ్రవర్ణాలతో పాటు బలహీన వర్గాల మహిళలకు కూడా విద్యా అందేది కాదని, విద్య ఉంటే మహిళలు కూడా సమాజంలో రాణిస్తారనే ఉద్దేశంతో తన భార్యను ముందు చదువుకు నేలా ప్రోత్సహించారు అని తెలిపారు. అనంతరం తన భార్య ద్వారా పాఠశాలల్లో ఏర్పా టు చేసి మహిళలను విద్యావంతులను చేయడంలో కృషిచేశారన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే గొప్పతనాన్ని గుర్తించి డా. బి.ఆర్ అంబేద్కర్ ఆయనను గురువుగా భావించార న్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ విశ్వనాథం, పట్టణ పార్టీ అధ్యక్షులు అవ్వరు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వర రావు, నాయకులు శ్రీనివాసులు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

వాకాడు, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
మండల కేంద్రమైన వాకాడులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మండల పరిషత్ ఏవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు ఫూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాసులు మాట్లాడుతూ భారతీయ గొప్ప సంఘ సంస్కర్త, మహిళ విద్యకు బాటలు వేసి నా మహాత్మ జ్యోతిరావు ఫూలే 200వ జయంతి వేడుకలను నిర్వహించుకోవడం ఇదొక గొప్ప పరిణామన్నారు. ఆయన అనగారిన వర్గాల హక్కుల స్త్రీ విద్య, మానవత్వం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. అలాంటి మహోన్నతమైన వ్యక్తి నేటికీ మన హృదయాలలో ఉండడం మన అందరికి ఆయన ఒక ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, మండల పరిషత్ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు : సిఐ

వెంకటగిరి, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఏవి రమణ హెచ్చరించారు. వెంకటగిరి పట్టణం కుమ్మరి మిట్ట ప్రాంతంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని సర్కిల్ పోలీసులు నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలు జరుగు తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచా రం ఇచ్చిన వారి పేర్లను గోపంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సూచనల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 92 గృహాలను తనిఖీ చేసి సక్రమంగా పత్రాలు లేని 22 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏడుకొండలు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

నాయుడుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
నాయుడుపేట పట్టణంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గ అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పలువురు కూటమి పార్టీ నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవిక్షను రూపుమాపేందుకు, మహిళా విద్యాభివృద్ధి సాధించేందుకు జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వారి ఆశయాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉండాలి అన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజకవర్గం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్‌లతో పాటు పలువురు నాయకులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్, గూడూరు సుధీర్ రెడ్డి, జి.వి.ఆర్ నాయుడు, ఆమవరపు సత్యం, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పోట్లపూడి రాజేష్, వినుకొండ ధనుంజయ, పలుకూరు ముత్యాలయ్య, నిత్య కృష్ణారెడ్డి, బల్లి ముత్యాలయ్య, చేవూరు చెంగయ్య, ఇమిడి సెట్టి వెంకటేశ్వర్లు, డి

సూళ్లూరుపేటలో పూలే జయంతి వేడుకలు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
సూళ్లూరుపేట పట్టణంలో వై జంక్షన్ నందు మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడు కలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

అనంతరంప్రజానీకానికి మజ్జిగ పంపిణి చేయడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ సమాజంలో అంటరానితనం, అజ్ఞానానికి వ్యతిరేకంగా పోరాడి, అణగారిన వర్గాలకు విద్యా హక్కును కల్పించిన మహనీయుడు పూలే అని కొనియాడారు. స్త్రీ విద్య కోసం ఆయన పడ్డ శ్రమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా పూలే ఆశయాలకు అనుగుణంగానే మహిళా సాధికారత, బహుజన సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. జ్యోతిరావు పూలే త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు అత్తిరాల కిరణ్ కుమార్ గౌడ్, రూరల్ ప్రధాన కార్యదర్శి వాసు కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి బెజవాడ విజయ, కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు కోటయ్య గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి పిచ్చుక నూరిబాబు, ప్రధాన కార్యదర్శులు శివ, శశి కుమార్, ఉపాధ్యక్షులు సాగర్, నూతలపాటి శ్రీనివాసులు, దుర్గి రమేష్, పద్మజా, హైమావతి, కాకుమాని సావిత్రి, ఉష రాంబాబు, బావజాన్, భాస్కర్, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బిటిఎ ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



నాయుడుపేట ఏప్రిల్ 11 ప్రభాతవార్త
మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా నాయుడుపేట అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో శనివారం బిటిఏ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిటిఏ నాయకులు జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఎంఈఒ 2 బాణాల మునిరత్నం మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలో మార్పు తీసుకు రావడం కోసం పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సత్యశోదక్ సంస్థను స్థాపించి సమాన హక్కుల కోసం పోరాడిన పూలే దంపతులు మహిళా విద్యకు పునాదివేశారన్నారు. అలాగే మహిళా పాఠశాలను ప్రారంభించి, విద్యా విస్తరణకు విశేష కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిటిఎ గౌరవాధ్యక్షుడు గుంపెర్ల.సుబ్రహ్మణ్యం,జిల్లాప్రధాన కార్యదర్శి టి.నాగరాజు,రాష్ట్ర అదనపు కార్యదర్శి పి. రామకృష్ణ, నాయుడుపేట బి టి ఎ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, తల్లంపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపా ధ్యాయులు జె .వెంకటరావు, పి.చంద్రయ్య, బొడ్డు బాబు, లక్ష్మిపతి, కొల్లు కృష్ణయ్య, జీవన్,తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం, చిట్టమూరు, పెళ్లకూరు, ఓజిలి, మండలాల బి టి ఏ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి
ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు(నగరి), ఏప్రిల్ 11 ప్రభాతవార్త :
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మ జ్యోతిరావు పూలే కృషి చేశారని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. నగరి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పూలే 200వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళి అర్పించారు. అంటరానితనం, కులవివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారన్నారు. సమ, సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, సామజిక తత్వవేత్త అయిన పూలేను యువ స్ఫూర్తిగా తీసుకుని అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాజానికి మార్గదర్శకుడు జ్యోతిరావు పూలే
పోతుగుంట విజయ్‌బాబు

పుత్తూరు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త : విద్యే ఆయుధంగా సామాజిక మార్పునకు శ్రీకారం చుట్టిన జ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. పూలే 200వ జయంతి సందర్భంగా విజయవాడలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. సమానత్వం, న్యాయం, విద్య అనే విలువలను తన జీవితంలో ఆచరించి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

శాంతిపురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త
కుప్పం పలమనేరు జాతీయ రహదారి లో మండల కేంద్రమైన శాంతిపురంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు .ఈ సంఘటన కు సంబంధించి వివరాలు ఇలా .. మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ ఉప స్టేషన్ సమీపంలో ఎం కె పురం వాసి అల్లా బకష్ (50) మెకానిక్ షాప్ నదిపెవాడు. శనివారం రాత్రి అల్లా బకష్ నమాజ్ ముగించుకుని ఎదురుగా ఉన్న హజరత్ వద్దకు వెళ్లి తిరిగి మసీదు వద్దకు వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. రాల్ల బూడుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెవిరెడ్డి ఇంటికి మాజీ మంత్రి అంబటి

తిరుపతిరూరల్, ఎప్రిల్11 ప్రభాతవార్త:
తిరుపతి పర్యటనలో భాగంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు శనివారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నివాసానికి విచ్చేసారు. చెవిరెడ్డి తనయులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సాదరంగా రాంబాబును సాదరంగా ఆహ్వానించారు. చెవిరెడ్డి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, పరామర్శించారు. గతంలో తనపై అక్రమ కేసులు నమోదైన, కష్టకాలంలో చెవిరెడ్డి దంపతులు అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. అవసరమైనప్పుడు ఒకరికొకరం తోడుగా నిలబడాలని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో నెలకున్న రాజకీయ పరిస్థితులు గురించి సమన్వయ కర్తతో చర్చించారు. వైయస్సార్ సిపి శ్రేణుల పటిష్టం చేసి, ద్వితీయ శ్రేణులను సమన్వయం చేసి పార్టీ బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం చెవిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. తిరుపతిరూరల్ ఎంపిపి విడుదల మాధవరెడ్డి, తంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి : జ్యోతిరావు పూలే

తిరుపతి,ఏప్రిల్ 11ప్రభాతవార్త:
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే చిరస్మరణీయులని బిజెపి సీనియర్ నాయకుడు గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, దస్తగిరి రెడ్డి , తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కట్టమంచి చంద్రబాబు యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్, ఎస్ మస్తాన్, మల్లార రవి ప్రసాద్,,మెట్టపల్లి బ్రహ్మానందం నరసింహారెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, జనార్దన్ రెడ్డి ,సుబ్రమణ్యం రెడ్డి , , చిత్రప హనుమంతరావు, తులసి రామ్ నాయుడు, ఎల్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో 487వ నేత్రదానం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 11, ప్రభాతవార్త
సుళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవా సంస్థకు శనివారం 487వ నేత్రదానం అందింది. కోట పోలూరు పంచాయతీ పరిధిలోని ఫ్లోరా అపార్ట్మెంట్లో నివసిస్తున్న ఓగూరు చిట్టిబాబు 57 మృతి చెందాడు.ఆయన మరణానంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రా నుంచి కార్నియాలను సేకరించి చెన్నై శంకర నేత్రాలకు పంపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆగమశాస్త్రం ప్రకారమే పూజలు: ఇఓ

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త
దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాయంలో ఆగమశాస్త్రం ప్రకారమే పూజలు నిర్వహించబడుతుందని ఆలయ ఇఒ ఇ ఇకె వెంకటేశులు శనివారం వివరణ ఇచ్చారు. కాకినాడకు చెందిన స్వయంభువు భోగి గణపతి పీఠం వ్యవస్థాపక ఉపాసకులు, దూసర్ల పూడి రమణరాజు కన్నప్పకు తొలిపూజలు నిలిచిపోవటం ఆపచారమని ఆరోపించటం సరికాదన్నారు. శ్రీజ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఆగమ శాస్త్ర ప్రకారం నిత్యనైమిత్తిక, కామ్యపూజలు నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ క్షేత్రం భక్తకన్నప్పకు ప్రధాన్యత కల్గి ఉండటం వల్ల గర్భాలయంలో ఉన్న భక్తకన్నప్పకు మొదట అభిషేకం జరిపి తరువాత స్వామి వారికి అభిషేకించటం ఆనవాయితిగా వస్తుందని వివరించారు. ఇక ఆలయానికి తూర్పున కైలాసగిరిపర్వత పంక్తుల్లో భక్త కన్నప్పకు ప్రత్యేక ఆలయం నిర్మించి పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.అక్కడ ద్వితీయ కాలాభిషేకం (ఉదయం 8గంటల తరువాత)తరువాతనే ఉప దేవాలయాలయంలో అభిషేక ధూప దీప నైవేద్యాలు నిర్వహించే ఆనవాయితి ఆది నుంచి వస్తుందన్నారు. కన్నప్ప కొండపై వెలిసిన ఆలయంలో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సాయంత్రం 4 నఉంచి 7గంటల వరకు మాత్రమే తెరవబడుతుందన్నారు.

తిరుచ్చిపై విహరించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు

చంద్రగిరి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:
శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలం కృతులై తిరుచ్చి వాహనాన్ని అధిష్టించి భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఒ వర లక్ష్మి, ఏఈఒ యం.గోపినాథ్, సూపరింటెం డెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుం బట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు మురళి కృష్ణమాచార్యులు, జమేదర్ సింగరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

JOBS
Wanted Ex -Service Men at Danamaiahgari palle toll plaza Jitendra kumar Bhagat, Toll plaza manager Contact Number 8130006313, PIU Chittoor. Contact Number : 08572-357715

వేదిక్ విద్యాన్ స్కూల్ విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యతపై అవగాహన

తిరుపతి విద్య, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

తిరుపతిలోని వేదిక్ విద్యాన్ స్కూల్‌లో విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెట్లను కాపాడండి – జీవాన్ని కాపాడండి అనే నినాదంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చెట్ల ప్రాముఖ్యత, పర్యావరణంపై వాటి ప్రభావం గురించి వివరిస్తూ ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. చెట్లు ఆక్సిజన్, ఆహారం, నీడ, ఔషధాలు అందిస్తూ భూమిపై జీవానికి మూలాధారమని, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహేష్ మాట్లాడుతూ, చెట్లను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. నిరక్ష ్యంగా చెట్లను నరికివేయడం వల్ల గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులు, కాలుష్యం వంటి సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కరస్పాండెంట్ పుష్పలత మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రకృతిపై ప్రేమ పెంపొందించుకోవాలని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షి ంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చెట్ల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటిని సంరక్షి ంచేందుకు ముందుకు వచ్చారు. ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

బీసీ హాస్టల్‌లో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

తిరుపతి విద్య ఏప్రిల్ 11 ప్రభాత వార్త

మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను తిరుపతిలోని బీసీ హాస్టల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమాద్రి యాదవ్ మాట్లాడుతూ, పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త అని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. విద్య ద్వారానే అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టూడెంట్స్ జేఏసీ జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, హాస్టల్ వార్డెన్ మోహన్ యాదవ్, గిరిజన నాయకుడు మహేంద్ర నాయక్, ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు జ్యోతి ప్రకాష్, ఎస్వీయూ నేత ప్రకాష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత వర్శిటీ లో ఘనంగా పూలే జయంతి వేడుకలు

తిరుపతి విద్య ఏప్రిల్ 11 ప్రభాత వార్త

స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని రామారంజన్ ఆడిటోరియంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. జి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి విచ్చేసి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆత్మగౌరవం కోసం, సామాజిక వివక్షతపై పోరాటం చేసిన గొప్ప సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం, ఆదర్శాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం అకాడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల, ఫైనాన్స్ ఆఫీసర్ ప్రొ. రాధాగోవింద త్రిపాఠి, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ. పి. వెంకటరావు ప్రసంగిస్తూ.. సామాజిక ఉద్ధరణకు పూలే చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సాహిత్య విభాగ ఆచార్యులు జె. బలిచక్రవర్తి, డాక్టర్ ఎ. చందూలాల్, కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొ. ఎ. సచ్చిదానందమూర్తి, అడిషనల్ కోఆర్డినేటర్ వి. సేతురామ్ తో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

గోవింద నామంతో నగరసంకీర్తన

తిరుపతి, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

ఆధ్యాత్మిక నగరం తిరుపతి శనివారం ఉదయం భక్తిరసంలో మునిగిపోయింది. భజన మండలి సభ్యులు ఉదయం గోవిందనామంతో భక్తులనేగాక నగరవాసులను మేల్కొలిపారు. భక్తులు సంప్రదాయ దుస్తుల్లో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం చుట్టూ మేళతాళాలు, మంగళ వాయిద్యాల మధ్య నగర సంకీర్తన ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు ఎం.మునినాథరెడ్డి ,వాసుదేవ రెడ్డి ,గుండాల గోపీనాథ్ రెడ్డి. విశ్రాంత ఉపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి ,అన్నూరు మునిరత్నమాచారి ,పురుషోత్తమ యాదవ్ ,మిట్టపల్లి బ్రహ్మానందం ,కేశవులు, నాగేశ్వరరెడ్డి, రాజేంద్రన్ ,సుధాకర్ చౌదరి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ,అరుణమ్మ ,జయమ్మ, శ్రావణి, పద్మావతి, కళ్యాణి ,సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి

కృషిచేసిన మహోన్నత వ్యక్తి పూలే

తిరుపతి,ఏప్రిల్ 11ప్రభాతవార్త:

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి డిప్యూటీ కమిషనర్ అమరయ్య తో పాటు అధికారులు పుష్పాంజలితో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పనిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. అంటరానితనం నిర్మూలనకు, కుల వివక్షతకు, వితంతువుల ఉద్ధరణకు, మహిళలకు విద్య అవసరమని వారికోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతు మాధవ్, మేనేజర్ హాసీమ్, అన్ని విభాగాల సిబ్బంది, పాల్గొన్నారు.

నగరంలో మట్టి రోడ్లనేవి ఉండకూడదన్నదే మా లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి విద్య ఏప్రిల్ 11 ప్రభాత వార్త

నగరంలోని 42వ డివిజన్ పరిధిలో గల ద్వారకానగర్‌లో రూ. 16 లక్షల వ్య యంతో చేపట్ట ను న్న సీసీ రోడ్డు నిర్మా ణ పనులకు ఎమ్మె ల్యే ఆరణి శ్రీని వాసు లు శనివారం భూమి పూజ నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడుతూ, గుంత లమయంగా మారిన ప్రస్తుత రహదారి స్థానంలో నూతనంగా సీసీ రోడ్డును నిర్మిస్తున్నామని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మట్టి రోడ్లు లేకుండా ప్రతి వీధిలోనూ సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే, నగరంలో ఏళ్ల నాటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎంఈ తులసి కుమార్, గంగమ్మ గుడి పాలకమండలి చైర్మన్ మహేష్ యాదవ్, రాజా రెడ్డి, హరిశంకర్, హెచ్‌డిసి సభ్యులు మునస్వామి, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అనిల్ రాయల్, రూపేష్ రాయల్, రమణరాయల్,రాజేష్‌ఆచారి, ఆళ్వార్ మురళీ, రమణ రెడ్డి, సురేంద్ర, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

తిరుపతి విద్య, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

స్థానిక యశోద నగర్‌లోని లిటిల్ ఏంజల్స్ పాఠశాలలో విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లక్ష్మీ ఇండేన్ గ్యాస్ అధినేత శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, చిన్నారులకు స్నాతకోత్సవ పట్టాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు లిటిల్ ఏంజల్స్ పాఠశాల ఒక మైలురాయి వంటిదని కొనియాడారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు,జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు,పరిసరాల పరిశుభ్రతపై ప్రదర్శించిన నాటికలు అందరినీ ఆలోచింపజేశాయి.పాఠశాల అధినేత డాక్టర్ కె. రాజగోపాల్ రెడ్డి, చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. రమాదేవి,డైరెక్టర్లు డాక్టర్ శ్వేత,సి.అరవింద్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ వేడుకలో ప్రిన్సిపల్ పద్మశ్రీ, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీసిటీ పరిసరాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన డీఎస్పీ

సత్యవేడు, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

సత్యవేడు మండలపరిధిలోని శ్రీసిటీలో ఆపరేషన్ వజ్ర ప్రహార్‌లో భాగంగా తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎల్.సుబ్బారాయుడు ఆదేశాల మేరకు శ్రీసిటీ డీఎస్పీ బి.వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీసిటీ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రియాంక, పోలీసు సిబ్బంది అందరూ శనివారం ఉదయం శ్రీసిటీలోని చెంగాంబకం గ్రామంలో కార్డెన్‌అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సోదాలు చేశారు. ఇందులో సుమారు 150 మందిని, 10 వాహనాలను తనిఖీలు చేశారు. శ్రీసిటీ డీఎస్పీ బి.వి.శ్రీనివాసులు అక్కడ ఉన్నటువంటి స్థానిక ప్రజలకు గంజాయి, రోడ్డు భద్రత, మహిళపై నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అ సాంఘిక కార్యక్రమాలపై నిఘా ఉన్నదని అటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అనుమానిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ ప్రజలకు తగిన సూచనలు హెచ్చరికలు చేయడం జరిగింది.

ఘనంగా కస్తూరిబా జయంతి వేడుకలు ..

తిరుపతి విద్య ఏప్రిల్ 11 ప్రభాత వార్త

కస్తూరిబా గాంధీ 157వ జయంతి సందర్భంగా తిరుపతిలోని గాంధీ రోడ్డులో ఉన్న కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మబ్బు దేవ నారాయణ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుమారు 1000 మంది పేద ప్రజలకు అన్నదానం , వస్త్రదానం నిర్వహించారు. పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొని ట్రస్ట్ సేవలను అభినందించారు.డాక్టర్ పి.సి. రాయులు మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహనీయురాలని పేర్కొన్నారు.

ఆమె సత్యం, అహింస, సేవ వంటి విలువలను ఆచరించి సమాజానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ట్రస్ట్ గత 20 సంవత్సరాలుగా పేదలు, బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా మహిళలకు నిరంతర సేవలు అందిస్తోందని వివరించారు.ముఖ్య అతిథి మబ్బు దేవ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. పేదలకు సహాయం చేయడం గొప్ప విషయం అని, ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గోవిందరాజ వాకర్స్ అసోసియేషన్ నాయకులు కే. విజయభాస్కర్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి,బండి మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు శేఖర్, కార్యాలయ సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వేల మందికి అన్నదానం, వస్త్రదానం

తిరుపతి డివిజన్

పిల్లలకు మహనీయుల చరిత్ర తెలియజేయాలి: పవన్

తిరుపతి విద్య, ఏప్రిల్ 11 ప్రభాత వార్త

మహాత్మా జ్యోతిరావు ఫూలే 199వ జయంతి వేడుకలు తిరుపతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సి.పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వంకీపురం పవన్ పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు ఫూలే భారతీయ సామాజిక సంస్కర్త, విద్యావేత్తగా 19వ శతాబ్దంలోనే కుల వివక్ష, లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని తెలిపారు. మహిళా విద్యను ప్రోత్సహించడంలో, సామాజిక సమానత్వం కోసం సత్యశోధక్ సమాజ్ స్థాపనలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు.అలాగే కుల వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడి, దిగువ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడిన ఫూలే సేవలు చిరస్మరణీయమని అన్నారు. నేటి యువత ఫూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పిల్లలకు మహనీయుల జీవిత చరిత్రలను పరిచయం చేసి, వారిని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఫూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిస్తూ ఘన నివాళులు అర్పించారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు

తిరుపతి విద్య ఏప్రిల్ 11 ప్రభాత వార్త

భారతదేశ తొలి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా తిరుపతిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ, పూలే సమ సమాజ స్థాపన కోసం అనేక పోరాటాలు చేశారని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఎస్వి యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ,పూలే తన సతీమణి సహకారంతో 1848లో పూణేలో మహిళల కోసం తొలి పాఠశాలను స్థాపించారని తెలిపారు. అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల అధినేత డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ,అంటరానితనం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి పూలే అని కొనియాడారు.దంపూర్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ,పూలే ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బుజ్జమ్మ, పవన్ యాదవ్, మణికంఠ, నాగవర్ధన్, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాలతో ఉన్నత విద్య సంక్షోభంలోకి

ఏఐఎస్ఎఫ్ ఆగ్రహం

తిరుపతి విద్య, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

ఉన్నత విద్యా మండలి స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసే ప్రయత్నాలను ఏ మాత్రం సహించ బోమ ని, అవసరమైతే రాష్ట్ర వ్యాప్తం గా ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విశ్వవిద్యాల య అధ్యక్షుడు రవి యా దవ్, కార్యదర్శి వెంకటేష్ హెచ్చరించారు.ఎస్వీయు పరిపాలన భవనం ముందు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య3 ప్రతులను దహనం చేశారు. ఉన్నత విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలపై ముఖ్యమంత్రి తక్షణం స్పందించాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం ప్రైవేట్ డిగ్రీ, బి.ఎడ్, బి.పి.ఎడ్, పీజీ కళాశాలలు మరియు కోర్సులకు అనుమతులు మంజూరు చేసే అధికారాన్ని ఉన్నత విద్యా కమిషనర్‌కు అప్పగించడం అన్యాయమని వారు విమర్శించారు. అన్ని అనుమతులను ఒకే అధికారికి కేంద్రీకరించడం వల్ల పారదర్శకత తగ్గిపోతుందని, విద్యావేత్తల పాత్ర తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ఇంజినీరింగ్, ఇతర ప్రవేశ పరీక్షలను ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తుండగా, ప్రవేశాల కౌన్సెలింగ్ బాధ్యతను కమిషనర్‌కు అప్పగించడం తప్పు నిర్ణయమని పేర్కొన్నారు. పరీక్షలు, ప్రవేశాలు పరస్పరం అనుసంధానమైన ప్రక్రియలు కావడంతో రెండూ ఒకే సంస్థ పరిధిలో ఉండాలని డిమాండ్ చేశారు.ఉన్నత విద్యా మండలి అధికారాలను క్రమంగా క్షీ ణింపజేస్తే ఉన్నత విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. దాదాపు 40 సంవత్సరాలుగా పారదర్శకంగా పనిచేస్తున్న మండలిని బలహీనపరిచే ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సమితిసభ్యులు చిన్న, నాయకులు ఓం రాజ్, చరణ్, మోహన్, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఫూలే ఆశయ సాధనే జనసేన లక్ష్యం: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి విద్య, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతిని పురస్కరించుకుని శనివారం తిరుపతిలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, విద్యా హక్కు , మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు ఫూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, సమాజంలో కుల వివక్షను తొలగించడానికి ఆయన చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే ఆయన ఆశయాలను అనుసరిస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నూతన సమాజ నిర్మాణానికి ప్రజలతో కలిసి కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఫూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక మార్పుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, పార్టీ నాయకులు బాబ్జి, హరి శంకర్, మునస్వామి, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, వెంకటేష్, శ్రావణ్ తదితరులు పాల్గొని ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

సాగునీటి సంఘాలదే బాధ్యత

కేవీబీ పురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

నీటి భద్రత సాగునీటి సంఘాలదే బాధ్యత అని ఎంపీడీవో వి.బి.మాలతి తెలిపారు. వంద రోజుల కార్యక్రమం ప్రణాళికతో భాగంగా ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సాగునీటి సంఘ అధ్యక్షులతోసమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో తహసీల్దార్ తనూజ, ఎంఈవో రవికుమార్, ఏఈ రాజేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.

వీబీజీ రామ్ జీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

వరదయ్యపాలెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

మండలంలోని చిన్న పాండూరు పంచాయతీ పాదిరి కుప్పం గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన శాఖ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఆంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలసలకు స్వస్తి పలికి దారిద్ర రేఖకు దిగి ఉన్న వ్యవసాయ కూలీలకు ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నాయని దీనికి ప్రత్యామ్నాయంగా రాష్ట్రాలపై అధిక భారంతో వీబీజీ రాంజీ పథకాన్ని ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చాయి. గతంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం కూలీలు ఇతర ఖర్చులు భరించగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాల్సిందిగా చట్టాన్ని రూపొందించారు 40 శాతాన్ని భరించిన రాష్ట్రాల్లో ఈ వంద రోజులు ఉపాధి హామీ పథకం జరపడం వీలుకాదు అలాగే దేశ వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు 100 రోజుల పనికి నమోదు చేసుకొని జాబ్ కార్డులు పొందిన వాళ్లు 19 కోట్ల 90 లక్షల మంది ఉన్నారు. మన రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల 68 వేలమంది జాబ్ కార్డులు కలిగి ఉన్నారు. బీజీ రాంజీ వంద రోజులు ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని అమలు చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో గిరిజనులకు పక్కనే ఉన్న సొంతం భూములు సాగుకు ఇవ్వాలని ఇళ్లపట్టాలించి పక్కా ఇల్లు ప్రభుత్వ నిర్మించే వాళ్ళని. సొత్రియా భూముల ఆక్రమణ సందర్భాలలో గిరిజనులపై జరుగుతున్న దౌర్జన్యాల నరికెట్టె గిరిజనులకు రక్షణ కల్పించాలని సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన శాఖ కమిటీలు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రామకృష్ణయ్య ఉపాధ్యక్షులుగా అలగల గోవిందస్వామిని ప్రధాన కార్యదర్శిగా ఎలుగొండ్ల చెల్లమ్మ, సహాయ కార్యదర్శిగా శారద, ట్రెజరర్‌గా మారైన ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు ధనుంజయులు, బుజ్జమ్మ, రమేష్, ధనుంజయలు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

పుల్లంపేటలో ఆపరేషన్ వజ్రప్రహార్...

భారీగా పాల్గొన్న పోలీసుల బృందం

రైల్వే కోడూరు రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండలం శ్రీరాముల పేట గ్రామంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేరస్తులకు గట్టి హెచ్చరికతో చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై జీరో ట లరెన్స్ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కోడూరు సిఐ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని తెలిపారు. రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ పరిధిలో విస్తృత సాయి కార్టెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు వారు తెలిపారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రోడ్డు భద్రతా నియమాలు తదితర పోలీస్ నిబంధనలను గ్రామంలోని ప్రజలకు వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లె, చిట్వేల్, పెనగలూరు, కోడూరు యుపిఎస్ ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

14న అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

రైల్వే కోడూరు రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రైల్వే కోడూర్ మండలంలోని అంబేద్కర్ నగర్‌లో ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దాదాపు 500 సంవత్సరముల నుంచి గ్రామం ఉన్న ఆ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం లేకపోవడం పెద్ద లోటుగా ఉండేదని ఎట్టకేలకు ఈ సంవత్సరం ఏప్రిల్ 14న గ్రామస్తుల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం 14న ఉదయం 8 గంటలకు ఏర్పాటు చేసి పాల్గొన్న అతిథులకు అన్నదాన కార్యక్రమాన్ని వడ్డీ పెంచలయ్య, వడ్డీ రామయ్య, నారయ్య కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

రైల్వే కోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే కాంస్య విగ్రహానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ అణ గారిన వర్గాలకు ఆశాజ్యోతి గా పనిచేశారని జ్యోతి రావు పూలే ఒక పేదల పక్షపాతి అని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వత విజయ్ కుమార్ రెడ్డి, మండల నాగేంద్ర, నందా బాల బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యనమాల మహేష్ ఎస్సీ సెల్ మాజీ స్టేట్ డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు, బూమ్ పల్లి నాగరాజా, పుష్పలత, సూరి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ ఏపీ ప్రెసిడెంట్‌తో తిరుపతి జిల్లా అధ్యక్షులు బేటి

వరదయ్యపాలెం, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ ఏపీ ప్రెసిడెంట్ వనం హరికృష్ణని శుక్రవారం ఉదయం కడపలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బి. భరణి బాస్ బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి సంబందించిన ముఖ్య అంశాలు పై చర్చించారు. అనంతరం తిరుపతి జిల్లా అధ్యక్షులు బి.భరణి బాస్ ఈ నెల 14వ తేదీ జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏపీ ప్రెసిడెంట్‌ని వరదయ్యపాలెం మండలంకు ఆహ్వానించారు. ఏపీ ప్రెసిడెంట్ వనం హరికృష్ణ మాట్లాడుతూ భారత రత్న డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్క యువత స్ఫూర్తిగా తీసుకోని నేటి యుగంలో యువత ముందుకు వెళ్ళాలి, ప్రధానంగా భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి సమాజ సేవలో ప్రత్యేక గుర్తింపు పొంది సేవా భావం కలిగి ఉండాలని వారు కోరారు.

ఎస్‌పిఎంవివిలో జాతీయ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ మ్యాపింగ్‌పై అవగాహన

యూనివర్సిటీ(తిరుపతి),ఏప్రిల్ 11ప్రభాతవార్త:

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఇంటర్నల్ క్వాలిటీ అసెస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ మ్యాపింగ్" అనే అంశంపై ఫ్యాకల్టీ ఎనిచ్‌మెంట్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ వి.ఉమ మాట్లాడుతూ నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ అమలులో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ,ప్రోగ్రామ్ అవుట్‌కమ్స్, కోర్సు అవుట్‌కమ్స్ మధ్య స్పష్టమైన సమన్వయం ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల ప్రతిభను అంచనా వేయడానికి ఇలాంటివి తప్పనిసరని స్పష్టం చేశారు. రూబ్రిక్స్ ద్వారా మూల్యాంకనంలో పారదర్శకత పెరుగుతుందని, దీనివల్ల విద్యార్థులు తమ అభ్యసనా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోగలరని ఆమె వివరించారు. ఈ కార్యక్రమనానికి రిసోర్స్ పర్సన్ గా రీజినల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మైసూరు రిటైర్డ్ ప్రొఫెసర్ వసంత్ భట్, కార్యక్రమ నిర్వాహకురాలు, ఐ క్యూ ఏ సీ డైరెక్టర్ ప్రొఫెసర్ త్రిపుర సుందరి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఉష, స్కూల్‌ఆఫ్‌సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ వాణి,అధ్యాపకులు పాల్గొన్నారు.

పొట్టకూటి కోసం వచ్చిన తమపై రౌడీయిజం

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

పొట్టకూటి కోసం వచ్చిన తమపై నాగలాపురం గ్రామానికి చెందిన జయచంద్రా రెడ్డి కుమారుడు టి.జె బాలాజీ రెడ్డి రౌడీయిజం చేస్తున్నాడని తమిళనాడు రాష్ట్రం చెంగల్పట్టు జిల్లా నాగలూరు గ్రామానికి చెందిన కె.బాలాజీ, కవిత దంపతులు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో బాలాజీ దంపతులు మాట్లాడుతూ నాగలాపురం గ్రామానికి చెందిన జయచంద్రా రెడ్డి కుమారుడైన టి.జె బాలాజీ రెడ్డి దగ్గర నుండి నాగలాపురం బైపాస్ రోడ్డు సర్వేనెంబర్ 618లో ఉన్న భవనము, భవనం ముందు ఉన్న కాళ్ల స్థలాన్ని శ్రీ బాలాజీ భవన్ హోటల్ నిర్వహించుకోవడానికి రెండేళ్ల అగ్రిమెంటు కుదుర్చుకున్నామన్నారు. అయితే ఇంకా అగ్రిమెంట్ గడువు ఉన్నా కానీ బాలాజీ రెడ్డి దౌర్జన్యంగా వ్యవహరిస్తూ తమకు కేటాయించిన సముదాయానికి తాళం వేసి రౌడీలను ఏర్పాటు చేసి బెదిరిస్తున్నారని వాపోయారు. నాగలాపురం రూట్‌లో ఆర్టీసీ బస్సులు తమ బాలాజీ భవన్ వద్ద ఆపడానికి రిజిస్టర్ అగ్రిమెంటు కావాలని కోరగా బాలాజీ రెడ్డి పట్టించుకోలేదన్నారు. దీంతో పాటుగా రూ. 30 వేల రూపాయలు నెలసరి అద్దెను రూ. 90 వేల రూపాయలు చేశానని అడ్డగోలుగా వాదిస్తూ హోటల్‌కు తాళాలు వేసి మమ్మల్ని వ్యాపారం చేసుకుని ఇవ్వకుండా తరిమేసాడన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరు తెలుగుదేశం పార్టీకి మండల అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని, దీంతో తమ ఫిర్యాదుకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు.

పోషకాహార లోపం లేని భారత్ నిర్మాణమే ప్రధాన లక్ష్యం

కేవీబీ పురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త

: పోషకాహార లోపం లేని భారత్ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పేర్కొన్నారు. సీడీపీవో ఆదేశాల మేరకు కేవీబీ పురం మండల సూపర్ వైజర్లు కె.రాజేశ్వరి, బి.కల్పలత ఆధ్వర్యంలో కేవీబీ పురం ఎంపీడీవోకార్యాలయంలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార లోపం లేని భారత్‌నిర్మాణమే ప్రధాన లక్ష్యమని, పోషణ పక్వాడ కార్యక్రమం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజల్లో పోషకాహార అలవాట్లను పొందించేందుకు ప్రభుత్వం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టిందని సూచించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం తాతయ్య, నానమ్మ, అమ్మమతో సమయం గడపన్వివండని సంప్రదాయాలను తరాలకు అందించండని తెలియజేస్తూ ఆటల ద్వారా స్క్రీన్ టైమ్‌ని తగ్గించగలమని ఇంటి లోపల ఆడే ఆటలు, ఆలోచన శక్తిని, శారీరక ఆరోగ్యం నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని సూచించారు. జంక్ ఫుడ్ తీసుకోవడం వలన పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, క్యాన్సర్ ఓబెసిటీ, గుండె జబ్బులు సంక్రమిస్తాయని తెలియజేశారు. ఇంటి దగ్గరే తయారు చేసిన ఆహారం తీసుకోవాలని, చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని తెలియజేశారు. అనంతరం పోషణ పక్వాడ గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్, ఎంపీడీవో మాలతి, తహసీల్దార్ తనూజ, ఎంఈవో రవికుమార్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

భూమి యాప్ ద్వారా పారదర్శకమైన సేవలు

- బిజినెస్ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

రియల్ ఎస్టేట్ రంగంలో భూముల కొనుగోలు, విక్రయాలకు సంబం ధించి సమయాన్ని ఆదా చేయడం, మధ్యవర్తిత్వాన్ని దూరం చేస్తూ నాణ్యమైన వ్యవహారాన్ని భూమి యాప్ ద్వారా వినియోగదారులకు పారదర్శకమైన సేవలను అందిస్తున్నట్లు భూమి యాప్ బిజినెస్ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి యాప్ కు క్రెడాయ్ సహకారంతో భూమి ప్రీమియర్ లీగ్ (బిపిఎల్)ను తుమ్మలగుంట లోని కెవిఎస్ పార్క్ లో నిర్వహించినట్లు చెప్పారు. వివిధ రంగాల నుండి ఈ లీగ్ విజయవంతంగా నిర్వహించడానికి తగిన సహకారాన్ని వారు అందిస్తున్నారన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు తమ సొంతింటి కలను సాకారం చేసుకోవడానికి, ఈ భూమి యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇది ఐదేళ్లపాటు క్షేత్రస్థాయిలో తమ సిబ్బంది శ్రమించి రూపొందించిన ఫీచర్ అన్నారు. స్థలం కొనుగోలు నుండి భవన నిర్మాణం పూర్తి చేసేంతవరకు భూమి యాప్ ద్వారా అన్ని మెటీరియల్స్ కు సంబంధించిన వివరాలను యాప్ లో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆపరేటింగ్ డైరెక్టర్ వాసంతి రెడ్డి, వివేక్, రూపేష్ పాల్గొన్నారు.

కారూరు జనార్ధన్‌రెడ్డికి రైతు కిసాన్ సన్మానం

కేవీబీ పురం, ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

కిసాన్ కాంగ్రెస్ పార్టీ 90 సంవత్సరాలు పూర్తి చేసుకుని 91 సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంలో ఆలిండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.బత్తయ్య నాయుడుతో కలసి తిరుపతి జిల్లా కిసాన్ అధ్యక్షుడు కె.జనార్ధన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీనాయకులతో కలసి 9 మంది రైతులను ఘనంగా శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో రవికుమార్, వెంకటముని, వడివేలు మొదలియార్, గోపి, శెట్టిపల్లి, శివ, నాగూర్, సురేష్ జనార్ధన్‌రెడ్డి, మునికృష్ణయ్య, దొరవేలు, దయానందయ్య, పొల్లయ్య, మంగయ్య, మునస్వామి, వెంకటేశ్వరులు, వెంకటరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ చెల్లింపు

- సంఘం జిల్లా అధ్యక్షులు కెఆర్ శంకర్

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త:

ఇటీవల పదవీ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ చెల్లింపులు జరుగుతున్నాయని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి యన్. చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు విశ్రాంత ఉద్యోగుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు కె ఆర్ శంకర్ పేర్కొన్నారు. శనివారం ఉదయం యల్‌బిసి రోడ్డు లోని సంఘం భవనంలో సంఘము నెలవారీ సమావేశం కే. ఆర్. శంకర్ అధ్యక్షతన జరిగింది. ఇటీవల పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ బెనిఫిట్స్ చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సినీ ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి టి. సిద్ధయ్య, సంఘం నగర శాఖ కార్యదర్శి సి. వెంకటేశం సెట్టీ, వైస్ ప్రెసిడెంట్ టీ. గోపాల్, జాయింట్ సెక్రటరీ రమణ , మేహరున్నీ బీ, పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. సమావేశం సందర్భంగా స్థానిక యంఎస్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ కె. శ్రీధర్ ఆధ్వర్యంలో వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సేవలు అందించారు. బ్లడ్ ప్రెషర్, షుగర్ లెవెల్స్ పరీక్షించారు. ప్రత్యేక పరికరం తో కాలేయ పరీక్షలు నిర్వహించారు. వైద్య సలహాలు, సూచనలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీధర్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో మానసిక ఆరోగ్యం పట్లశ్రద్ధ వహించాలని, క్రమం తప్పక వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. డాక్టర్లు కే. వి. యన్. సృజన్, సి. నాగలక్ష్మి పారామెడికల్ సిబ్బంది, రేడియోలజీ సిబ్బంది పాల్గొన్నారు.

వేలంలో పాడుకున్న తమ ఇళ్లను మాకు ఇప్పించాలి

- వెంకటాచలపతి

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

వందేళ్లకు పైబడి చరిత్ర కలిగిన తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది కోర్టు వివాదాల్లో ఉన్న స్థలాన్ని తమకు విక్రయించడమే గాక మా పైన పరువు నష్టం కేసులు పెడతామని అనడం ఎంతవరకు సమంజసం అని తిరుపతి నగరానికి చెందిన కె. వెంకటాచలపతి ప్రశ్నించారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో భార్య ధనలక్ష్మితో కలిసి ఆయన మాట్లాడారు. బ్యాంకుకు ఉన్న లోను బకాయికి ఇంటిని జప్తు చేసిన అధికారులు తమ ఆధీనంలోకి పూర్తి స్థాయిలో ఎటువంటి కేసులు లేకుండా తీసుకున్న తర్వాతే వేలంలో సదరు ఇంటిని ఉంచి వేలం ప్రక్రియ నిర్వహించాల్సి ఉందని, పత్రికల్లో తిరుపతి కో ఆపరేటివ్ బ్యాంక్ ద్వారా ఇళ్ల వేలం ప్రక్రియ జరుగుతుందని నోటీసును చూసి తాము ఒక ఇల్లు కొనుగోలు చేయాలని వెళితే మమ్మల్ని ప్రోత్సహించి మరో ఇల్లు కొనుక్కోండి.. మేము చూసుకుంటామని మా చేత రెండిళ్లు కొనుగోలు చేపించి, ఇప్పుడు సదరు ఇళ్లకు సంబంధించి డిఆర్టిలో కేసులు ఉన్నాయని, బ్యాంకు సిబ్బందిపై నిందలు మోపితే పరువు నష్టం వేస్తామని చెప్పడం దారుణం అన్నారు. జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యను మొరపెట్టుకుంటే ఆయన విచారణకు ఆదేశించారని, ఆ విచారణ నివేదిక జిల్లా కలెక్టర్‌కు చేరలేదని తాము భావిస్తున్నామన్నారు. తిరుపతి కోఆపరేటివ్ బ్యాంక్ అధికారులు ఇప్పటికైనా తాను వేలంలో పాడుకున్న ఇళ్లను స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తికి చిహ్నం: ఉమేష్‌రావు

శ్రీకాళహస్తి ఏప్రిల్ 11 ప్రభాతవార్త

అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా కుల వివక్ష లేని సమాజ స్థాపనే లక్ష్యంగా అలుపెరగని పోరాటం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తి చిహ్నం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎం.ఉమేష్‌రావు నాయిబ్రహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ కొనియడారు.పట్టణంలోని 18 వ వార్డు పరిధిలోని పూసలవీధి కూడలిలో పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళ్ళు అర్పించి అందరకి అంబళి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుదంగా మలిచి దేశంలోనే తొలిసారిగా బాలికల కోసం పాఠశాలలను స్థాపించి స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు విశ్వబ్రహ్మణ సంక్షేమసంఘం అభివృద్ధి కార్పొరేషన్ డైరక్టర్ గుమ్మడిపూడి ధశరదాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమ,కార్పొరేషన్ డైరక్టర్ మిన్నల్ రవి,గిరిజన సలహా మండలి సభ్యులు ఎం.సుబ్బయ్య,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి.చలపతినాయుడు, తంగేళ్ళపాళెం పిఏసిఎస్ చైర్మెన్ భీమల. భాస్కర్, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, డివినారాయణ,కన్నావరం. హరిబాబు,చిల్లకూరు మణి,నూర్‌అహ్మద్,భగత్, మురళీకృష్ణ, రమణ, వెంకటేశ్వర్లు,వెంకటరమణ,ఆనంద్ గౌడ్,చంద్రబాబు, శ్రీనివాస్,కృష్ణమూర్తి,రమష్, సులేమాన్,ప్రభాకర్, భార్గవ్, చంద్రశేఖర్, చలపతి,తేజ, దండపాణి, కృష్ణయ్య,గోపి,సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

కర్ణాటక ప్రజాప్రతినిధి దర్శన్‌పై చర్యలు తీసుకోవాలి

తిరుపతి హెల్త్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీవారి టిటిడి పాలకమండలిలో సభ్యునిగా కొనసాగుతున్న కర్ణాటకకు చెందిన ప్రజాప్రతినిధి దర్శన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కురుక్షేత్రాల రక్షణ సమితి డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సమితి వ్యవస్థాపకులు తుమ్మా ఓంకార్ స్వామీజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్శన్ సతీమణి క్రైస్తవ మతానికి చెందిన చర్చిలో ప్రార్థనలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. టిటిడిలో పనిచేసే ఉద్యోగులు అన్యమతస్తులైతే వారిపై చర్యలు తీసుకుంటున్నారని, అలాంటప్పుడు పాలకమండలిలోనే ఇలాంటి పరిస్థితులు ఉంటే వాటిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని టిటిడి యాజమాన్యాన్ని ప్రశ్నించారు.ఈ విషయంపై వెంటనే స్పందించి దర్శన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో శ్రీవారి భక్తులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

నేటి బాలలే రేపటి పౌరులు -డాక్టర్ శ్రీహరి రావు

తిరుపతిరూరల్, ఏప్రిల్ 11, ప్రభాతవార్త

విద్యార్థులకు విద్యతో పాటు ఇతర కళల్లోను ప్రావీణ్యం అవసరమని, నైతిక విలువలతో కూడిన విద్యే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని ఏపి మెడికల్ కౌన్సిల్ చైర్మెన్ డాక్టర్ దగ్గుబాటి శ్రీహరిరావు అన్నారు. శనివారం తుమ్మల గుంట నలందనగర్‌లో వున్న సాయి సుధా ఇంగ్లీషు మీడియం స్కూల్లో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య నేటి తరానికి అవసరమని తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్స్‌కు అలవాటుపడు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు మానసిక ఒత్తిని దూరం చేసే క్రీడలు అవసరమని, అలాగే విద్యార్థులకు పుస్తక పఠనం కూడ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకుమార్, ప్రిన్సిపల్ వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాపూరావు పూలే

చిత్తూరు హెల్త్ ,ఏప్రిల్ 11 ప్రభాతవార్త:

చిత్తూరులో ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాపూరావు పూలే జయంతిని పురస్కరించుకొని వారిని స్మరించుకుని వారి విగ్రహానికి పూలమాలతో ఘనంగా సత్కరించి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర సమన్వయకర్త ఎస్ఎం రషీద్ రాష్ట్ర అధికార ప్రతి ని ధి సంతపేట షౌకత్ మరియు చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఫిరోజ్ అహ్మద్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ జిల్లా ట్రెజరర్ అబ్దుల్ రహీం బాబు మరియు గౌస్ మొహద్దీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.